ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

ఎలెక్ట్రానిక్ నర్సు

మాస్కో, ఆగస్టు 30— ప్రమాద స్థితిలోవున్న రోగులను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించడానికి ఒక ప్రమాణబద్ధమైన మౌలిక సాధనాన్ని లిథువేనియాలోని కౌనాస్ శాస్త్రజ్ఞులు రూపొందించారు. దీని సహాయంతో డ్యూటీలో వున్న ఏ డాక్టరు అయినా తన ఆఫీసును విడిచిపెట్టి వెళ్ళవలసిన పని లేకుండా రికవరీ వార్డులో వున్న రోగి పరిస్థితిని పరిశీలించవచ్చు. తన ముందువున్న ప్యానెల్‌మీద ఒకే సారిగా నమోదు అయిన రక్తపు పోటుకు, ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు, దెంపరేచరుకు, నాడికి, గుండెపనంబంధించిన పూర్తి సమాచారాన్ని డాక్టర్ తెలుసుకొనవచ్చు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122637

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టభద్రులకు

విజ్ఞప్తి

ఈ సెప్టెంబరు 15 తేదీనుండి 26వ తేదీవరకు జరుగనున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ ఎన్నికలలో పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థులలో ఒకరినైన నాకు మీ మొదటి ఓటు వేయుటయేగాక, మీ వహ పట్టభద్రుల మొదటి ఓట్లనుగూడ వేయించి నన్ను గెలిపించవలసినదిగా కోరుచున్నాను.

విజయవాడ-2,
29-8-1972.

ఇట్లు,
గొట్టిపాటి మురళీమోహన్
అడ్వకేటు.

సంపుటి 13 : : సంచిక 61 | విజయవాడ, ఆగస్టు 31, 1972 గురువారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

రాష్ట్రంలో భూకమతాల పరిమితి మరింతగా తగ్గింపు

రెండుపంటల మాగాణికి 10 నుంచి 18 ఎకరాలు, ఒకేపంట మాగాణికి 15 నుంచి 27 ఎకరాలు

మెట్టుభూములపై సీలింగ్ 30 నుంచి 54 ఎకరాలుగా నిర్ణయం: బిల్లుపై సెలెక్టు కమిటీ సిఫారసులు

1971 తర్వాత జరిగిన విడాకులు చెల్లవు

నష్టపరిహారం చెల్లింపులో సదుపాయం

మాగాణిగా లంక భూముల పరిగణన

వరుసగా నాల్గేళ్లు రెండు పంటలువేస్తే దోఫసలీ

పది ఎకరాలు మాగాణి, 25 ఎకరాలు మెట్టవున్న రైతులు తమ భూమి వివరాలు ప్రకటించాలని ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30—

భూకమతాల తగ్గింపు, భూ సంస్కరణల బిల్లులో ఉభయ సభల జాయింట్ సెలక్టు కమిటీ పెక్కు మార్పులను చేసింది.

ముఖ్యంగా రెండు పంటలుపండే మాగాణి భూమి పరిమితి 12 నుంచి 18 ఎకరాలు కాకుండా 10 నుంచి 18 ఎకరాలకు తగ్గిస్తూ సెలక్టు కమిటీ సిఫారసు చేసింది.

ఒకే పంట పండే మాగాణి భూమి పరిమితిని 18 నుంచి 27 ఎకరాలు కాకుండా 15 నుంచి 27 ఎకరాలకు తగ్గించడం జరిగింది.

'జి' వర్గానికి చెందిన మెట్టభూమి కుటుంబ కమతం 30 ఎకరాలుగాను, 'కె' వర్గం మెట్ట భూమి 54 ఎకరాలుగాను నిర్ణయించాలని సిఫారసు చేశారు.

రెండు పంటల మగాణి, రెండు పంటలు పండని ఇతర మాగాణి భూములను ప్రస్తుతంవున్న నాల్గు వర్గాలుగా కాకుండా అదు వర్గాలుగాను, మెట్ట భూములను నాల్గు వర్గాలు కాకుండా అయిదు వర్గాలుగా పెంచుతూ మసాయిదా భూ సంస్కరణలు (భూకమతాల తగ్గింపు) బిల్లును సంయుక్త సెలెక్టు కమిటీ సిఫారసు చేసింది.

విడాకులు

భూ కమతాల తగ్గింపు చట్ట నిబంధనల నుంచి తప్పించుకొనడానికి ఇటీవలరాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో విడాకులు కోసం దావాలు వేయడం బహుళ సంయుక్త సెలెక్టు కమిటీ దృష్టిలో వుంచుకొన్నట్టుగా వుంది. 1971 జనవరి 24 వ తేదీ తరువాత వివాహాలను రద్దుచేసే ప్రకటనలను పరిగణనలోకి తీసుకొనరాదని నిర్ణయించారు.

1971, జనవరి 24 వ తేదీనాడు లేదా ఆ తరువాత, లేదా నోటిఫైడ్ తేదీకిముందు దరఖాస్తుపై 1971, జనవరి 24 వ తేదీనాడు లేదా ఆ తరువాత వివాహంరద్దుచేసుకొన్నట్టు ప్రకటించినా, లేదా ఆ దశలో ఎవరినైనా దత్తతగా యిచ్చిన, అట్టి సందర్భాలలో భార్యా భూమిని లేదా అట్టి విడాకులకు ముందు దత్తత తీసుకొన్న వ్యక్తి భూమిని లేదా దత్తత సందర్భంలోను, నోటిఫైడ్ తేదీనాటికి వున్న భూమి అట్టి భార్య లేదా దత్తత తీసుకున్న కుటుంబానికి వున్న భూమిగా పరిగణిస్తారు.

నోటిఫైడ్ తేదీనాటికి ముందు అయిదు సంవత్సరాలలోపు వ్యవసాయ భూములను, వ్యవసాయేతర భూములుగా మార్చడాన్ని కూడా పరిగణనలోకి తీసుకోరాదని నిర్ణయించారు.

లంక భూములు, కొబ్బరి తోటలు

లంకలలోని మెట్ట భూములను, పాడుగులను రెండు పంటలులేని మాగాణి భూములుగా "ఎఫ్"వర్గానికి చెందినవిగాపరిగణిస్తారు.

అదేవిధంగా కొబ్బరితోటలను పెంచిన మెట్టభూములను 'జి' వర్గం భూమిగా పరిగణిస్తారు.

నష్టపరిహారం

ప్రభుత్వపరం చేసినభూమి మొత్తం రిస్తు 50 రూపాయలు మించకుండావుంటే అట్టి సందర్భాలలో చెల్లించవలసిన మొత్తాన్ని భూమిశిస్తుకు 50 రెట్లనుంచి వందిరెట్లకు పెంచారు. అదే విధంగా 50 రూపాయలకు శిస్తు మించితే భూమిశిస్తుకు 50 రెట్లు చెల్లిస్తారు. ఇట్టి శిస్తు మొత్తం 150 రూపాయలకు మించరాదు.

ఇట్టి సందర్భాలలో కనీసం 5000 లకు తక్కువ కాకుండా చెల్లించాలి.

అదే విధంగా భూమిశిస్తు మొత్తం 150 రూపాయలకంటె హెచ్చుగా 500 రూపాయలకు తక్కువగాను వుంటే కనీసం 7500 రూపాయలకు తక్కువ కాకుండా భూమి శిస్తుకు 20 రెట్లు చెల్లించాలి.

చెల్లింపవలసిన శిస్తు మొత్తం 500 రూపాయలకు మించితే, కనీసం 10,000 రూపాయలకు తక్కువ కాకుండాను, లక్ష రూపాయలకు మించకుండాను చెల్లించాలి

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభకు సమర్పించిన సెలక్టు కమిటీ నివేదికతోపాటు మూడు వేర్వేరు భిన్నాభిప్రాయ ప్రకటనలు వున్నాయి.

ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ ఎ. శ్రీరాములు ఒక ప్రకటనను, శ్రీ కె. రంగదాస్, శ్రీ ఎల్. ఎస్. రాజు మరి రెండు వేర్వేరు ప్రకటనలను చేశారు.

రెండుపంటల మాగాణి భూముల నిర్వచనం సవరణ

రెండు పంటల మాగాణి భూముల నిర్వచనాన్ని ఈ క్రింది విధంగా సవరించాలని కమిటీ నిర్ణయించింది.

రెండు పంటల మాగాణి భూమి అంటే ప్రభుత్వం భూమిశిస్తు లెక్కలలో రెండు పంటల, మిశ్రమ రెండు పంటల మాగాణి భూములుగా నమోదయిన భూమి.

1. పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలలోని భూములు నాగరు ముసాయిదా నిబంధనలలోని షెడ్యూల్ బి. షెడ్యూల్ సి. రెండవ భాగం పరిగణనలోనికి వచ్చే భూములతో సహా ఒకే ఫసలీలో రెండు పంటలకు నీరు లభించే ప్రభుత్వ వనరుల ఆయకట్టు పథకం క్రిందికి వచ్చే భూములు. ప్రభుత్వ లెక్కలలో నమోదు కానప్పటికి పైనిర్వచనం క్రిందికి వస్తుంది.

ప్రభుత్వ వనరుల నుంచి నీటిని వినియోగించి నిర్దిష్టమైన తేదీకి ముందుగా ఆరు ఫసలీ సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు రెండు పంటలు పండించిన. లేదా 'దోఫసలీ" పంట పండించిన భూములకు ఈనిర్వచనం వర్తిస్తుంది.

ప్రభుత్వంచే లేదా ఎవరిచే అయినా నిర్మించబడినదావుల గొట్టపుబావి కింద ఫసలీ సంవత్సరానికి రెండు పంటలు పండే భూమి ప్రభుత్వ వనరుల నుంచి నీటి కొరతవల్ల నిర్దిష్టమైన తేదీనుంచి ఆరు సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు రెండు పంటలు కాని, "దోఫసలీ" పంట కాని పండింపకపోయినా, ప్రభుత్వం లెక్కలలో రెండు పంటలుగా వున్న భూమిని, మొదటి పంట నష్టమయితేనే రెండవ పంటకు నీరు పొందే భూములను, వేరొకచోట ఉపయోగించే నీరును రెండవ పంటకు కాత్కాలికంగా సప్లయిచేసే భూములను రెండు పంటల భూమిగా పరిగణించరాదని పేర్కొన్నారు.

కుటుంబ నిర్వచనం

'కుటుంబం' అన్న పదాన్ని అభివ్యక్తీకరించడంలో 'కుటుంబ యూనిట్' అన్న మాటను నిర్వచించడానికి, వినియోగించడానికి నిర్ణయించారు. అయితే (1) సంకలపపందాలా దీని పరిధి విస్తృతం చేయాలని నిర్ణయించారు.

(4) భార్య భర్తలు ఇరువురు మరణించినపుడు వారి మైనరు కుమారులను. అవివాహితులైన కుమార్తెలను కుటుంబయూనిట్‌గా పరిగణిస్తారు.

"ప్రభుత్వ నీటి వనరులు" అన్నపుడు ప్రభుత్వంచే లేదా స్థానిక అధికారులచే నిర్మించబడి, నిర్వహించబడే బావులను కూడా చేర్చాలని నిర్ణయించారు.

"కమతం అంటే"

ఇరవయ భూమిరూపా తన అధీనంలో వున్నప్పుడు, ఆ భూమి అమ్ముకొనడానికి హక్కు కల్పించే తనఖా క్రిందకాని, అమ్ముకొనడానికి అవకాశం కల్పించే కంట్రాక్టు క్రింద కాని తన అధీనంలో వుంటే, అట్టి భూమిని ఆ ఇద్దరి కమతాలలోను చేర్చాలని. కమతం అన్న పదాన్ని ఆ విధంగా నిర్వచించాలని కమిటీ నిర్ణయించింది.

'భూమి' అన్న పద నిర్వచనంలో ఒక భవనం అవరణలోని భూమిని మినహాయించాలని నిర్ణయించారు.

"యజమాని" నిర్వచనం

"యజమాని" పదం నిర్వచనంలో శుద్ధ హక్కు కలిగిన వ్యక్తిని కలపాలని, పరిమిత యజమానిని మినహాయించాలని కమిటీ నిర్ణయించింది. రైత్వారీ సెటిల్‌మెంట్ క్రింద గల భూముల విషయంలో, రైత్వారీ పట్టా మంజూరుకు హక్కు పొందిన వ్యక్తి, అటువంటి భూములను రైత్వారీ భూములుగా మార్చడానికి తాత్కాలికంగా అపరులో వుండే చట్టం కింద ఆ భూమిని స్వాధీనంచేసుకున్న వ్యక్తిగా నమోదుచేసుకున్నవానిని చేర్చాలి. అట్టి చట్టం లేనిచోట పరిమిత యజమాని కాని ఎవరినైనా చేర్చాలి.

కౌలుదారు

తాత్కాలికంగా అపరులోవుండే కౌలుదారీ చట్టం కింద కౌలుదారుగా పరిగణింపబడే వ్యక్తిని చేర్చడానికి వీలుగా "కౌలుదారు" నిర్వచనాన్ని విస్తరించాలని కమిటీ నిర్ణయించింది.

మాగాణి భూమి నిర్వచనం

"మాగాణి భూమి" నిర్వచనంలో ప్రభుత్వం లేదా ప్రయివేటు వ్యక్తులచే నిర్మించబడిన గొట్టపు బావుల క్రింద సాగుఅయే భూములను చేర్చాలని నిర్ణయించారు. వరుసగా ఆరు ఫసలీ సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు సాగుచేయని భూములను మినహాయించాలని నిర్ణయించారు.

కమతాల పరిమితి హెచ్చింపు

గోదావరి డెల్టా ప్రాంతంలో ఆయకట్టు పథకానికి సంబంధించి ముసాయిదా నిబంధ

(మిగతా 2 వ పేజీలో)

"ఇంతకీ ఆకలిచావులు జరుగుతున్నాయా, లేదా?"

"లేదు. తిండి లేకపోతే వచ్చే జబ్బులవల్ల చనిపోతున్నారుతప్ప, తిండిలేకపోవడం వల్ల కాదు"

మీర్జాపూర్‌వద్ద పడవ ప్రమాదం

70 మంది మునక

మీర్జాపూర్, ఆగస్టు 30— గంగానదిలో వందమందితో పడవ మునిగిపోగా స్త్రీలు, పిల్లలతోసహా డెబ్బైమంది నీట మునిగినట్టు ఈ ప్రమాదంనుంచి బ్రతికి బయటపడిన ఒక వ్యక్తి చెప్పాడు.

శవాలకోసం పోలీసులు గాలిస్తున్నారు.

పార్లమెంటు సమావేశం పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 30— పార్లమెంటు ఉభయ సభలు తమ సమావేశాల పరిమితిని ఒకరోజుకు పొడిగించాయి.

శనివారంనాడు నిరవధికంగా వాయిదా పడవలసిన లోకసభ సెప్టెంబరు రెండవ తేదీకి, సోమవారం నాటికి వాయిదా పడవలసిన రాజ్యసభ సెప్టెంబరు నాల్గవ తేదీకి వాయిదా పడతాయి.

పదిలక్షల ఎకరాలు మిగులు భూమిగా వుండవచ్చునని ముఖ్యమంత్రి అంచనా

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి బిల్లు నివేదన

దిగుబడినిబట్టి మెట్టు, మాగాణి భూముల వర్గీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30—

భూ సంస్కరణల చట్టం అమలుజరిపిన తరువాత ఉద్దాయింపుగా పది లక్షల ఎకరాల భూమి మిగులుతుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో అభిప్రాయం వ్యక్తపరచారు.

అయితే ఎంత భూమి మిగులుతుందో ఇప్పుడే ఇతమిత్థంగా చెప్పడం సాధ్యం కాదని, గతంలో మూడు నుంచి నాలుగు లక్షల ఎకరాలకు తగ్గకుండా వస్తుందని అనుకున్నాము కాని ఇప్పుడు అంతకు రెట్టింపు వస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

భూసంస్కరణల బిల్లుపై సంయుక్త సెలక్టు కమిటీ నివేదికపై సభలో జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ పైవిధంగా అన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం చెప్పిన తరువాత, నివేదికను తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపడానికి సభ అమోదించింది.

బిల్లులోని అంశాలను సంయుక్త సెలెక్టు కమిటీ పరిశీలించిన తరువాతవచ్చిన మార్పులను ముఖ్యమంత్రి తన సమాధానంలో వివరించారు.

భూముల వర్గీకరణ తరాలు, అణాల వర్గీకరణ కాకుండా పంటల దిగుబడి మేరకు తిరిగి వర్గీకరణ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

వర్గీకరణ సూత్రం

సంవత్సర ఫలసాయం ఎకరాకు 1500 కిలోల పైన వంటే భూములను "ఎ" వర్గం కింద, తరువాత ప్రతి 200 కిలోలు తక్కువ వంటే భూములు "ఎఫ్" వరకు విభజించడం జరిగిందనిఅన్నిండికన్నా చివరివర్గం'ఎఫ్'లో 700 కిలోలు. అంతకన్నా తక్కువ పండే భూములు వున్నాయని వివరించారు.

ఈ వర్గీకరణలో భూసార వ్యత్యాసాలను శాస్త్రీయంగా తొలగించి,పునర్వర్గీకరణ చేయడం జరిగింది

అదేవిధంగా మెట్ట భూములకు గరిష్ఠంగా 400 కిలోల నుంచి వంద కిలోలు పండే వంటలు నాలు తరాలుగా విభజించడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. ఇంత శాస్త్రీయంగా దేశంలో మరెక్కడ జరగలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మాగాణి భూములు ఏడి నుంచి 18 ఎకరాల గరిష్ఠ పరిమితిని ఈ మొత్తం వర్గీకరణను సవరించే వీలున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

కృష్ణాడెల్టాలోని భూములకు ఇంతవరకు నాగార్జునసాగర్ జలాలు సరఫరా చేయడం జరుగుతున్నదన్నారు.

సాగర్ పూర్తి కానందువల్ల డెల్టాభూములకు నష్టంచేయడం జరిగింది.

సాగర్ నిర్మాణం పూర్తి అయిన తరువాత ఆ జలాలను కృష్ణా డెల్టా భూములకు అందచేయడం సాధ్యంకాదు. అందువల్ల ఆ భూములను రెండు పంటల భూములుగా పరిగణించలేదని ముఖ్యమంత్రి వివరించారు.

నీరుకొరికేవరకు ఇప్పుడు మెట్ట సీలింగ్ అమలుజరిపి అదనపు భూములను స్వాధీనం చేసుకొని భవిష్యత్తులో నీరు సరఫరాచేసిన తరువాత మాగాణి భూములుగా పరిగణించి, అప్పుడు మళ్ళీ అదనపు భూములను తీసుకోవడం జరుగుతుందని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

(మిగతా 3 వ పేజీలో)

భూముల వర్గీకరణకు కొత్త పద్ధతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30— ఫలసాయం ప్రాతిపదికపై భూముల వర్గీకరణను ఇప్పుడు అమలు జరిపారు.

సంవత్సరం ఫలసాయంలో ఎకరాకు 1500 కిలోలపైన సంపాదిస్తున్న భూములు "ఎ" తరగతికింద పరిగణిస్తారు.

తరువాత 1500 కిలోలు వంటే భూమిని "బి" తరగతి, ఆ విధంగా ప్రతి రెండువందల కిలోలు తక్కువ పండే భూములను 'ఎఫ్' తరగతి వరకు వర్గీకరించారు.

కింది తరగతి భూమిఫలసాయం 700 కిలోలు అంతకంటె తక్కువ వుంటుంది.

"ఈ బిల్లువల్ల గ్రామీణ జీవితాలపై సంపన్నుల పట్టు సడలబోదు"

సంయుక్త సంఘం సమర్పించిన నివేదికకు భిన్నాభిప్రాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30—

భూసంస్కరణలు (వ్యవసాయ కమతాల పరిమితి) బిల్లుపై సంయుక్త సంఘం సమర్పించిన నివేదికలో మూడు భిన్నాభిప్రాయ నివేదికలు జతపర్చారు.

శ్రీ కె. రంగదాస్ ఒక పత్రాన్ని, శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ ఎ. శ్రీరాములు ఉమ్మడిగా ఒక పత్రాన్ని శ్రీ ఎల్. ఎస్. రాజు మరొక పత్రాన్ని సమర్పించారు.

శ్రీయుతులు వి. శ్రీకృష్ణ, వై. వి. కృష్ణారావు, ఎ. శ్రీరాములు తమ భిన్నాభిప్రాయాన్ని నమోదు చేస్తూ ఈ బిల్లువల్ల గ్రామీణ జీవితాలపై సంపన్నుల పట్టు సడలదని అభిప్రాయపడ్డారు.

బిల్లులో ఇచ్చిన కుటుంబంలో మేజర్, మైనర్ పిల్లల పట్ల వివక్షత చూపడం జరిగిందని ఇందువల్ల అవరణలోను, న్యాయశాస్త్ర రీత్యాను అనేక చిక్కులు ఉత్పన్నమవుతాయని వారు పేర్కొన్నారు.

మేజర్ కుమారుడు ఒక ప్రామాణిక కమతం పొందడానికి హక్కు కల్పించడం పెద్ద భూస్వాములకుమాత్రమే ప్రయోజనమని, మొత్తం కుటుంబకమతం పెరగడం దని, ప్రభుత్వానికి మిగతా భూమి తగ్గడం దని వారు పేర్కొన్నారు.

ప్రయివేట్, ప్రభుత్వ వనరులద్వారా భూములమధ్య వ్యత్యాసం చూపడంవల్ల కూడా వారు అసమ్మతి తెలిపారు.

కొబ్బరి, నిమ్మతోటలను మెట్ట భూమిగా పరిగణించినందుకు కూడా అసమ్మతి తెలిపారు.

దేవాదాయ భూములు ఇంతమంచి అంతా పెద్దపెద్ద భూస్వాముల అదుపులో క్రిందనే వున్నాయంటూ ఈ 4 లక్షల 50 వేల ఎకరాలను కూడా సీలింగ్ చట్టం పరిధిలోకి తేవాలని వారు కోరారు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా భూస్వాములు మరింత ఎక్కువ భూమిని పుంచుకొనడానికి అవకాశం కల్పిస్తూ కొత్త రాయితీనిచ్చే బిల్లును కమిటి సవరించడం పట్ల కూడా వారు అసమ్మతిని నమోదు చేశారు.

భూమిపై హక్కును స్వయంగా వ్యవసాయంచేసే వారికి మాత్రమే పరిమితం చేయాలని, సంవత్సరానికి 12 వేల రూపాయల నికర రాబడి వున్నవారి భూమిపై యాజమాన్యం వుండరాదని సుబ్రహ్మణ్యం కమిటి సిఫారసుచేయగా ఈ అంశాన్ని బిల్లులో చేర్చనందుకు కూడా అసమ్మతిని వ్యక్తంచేశారు.

చట్టం అమలునంతా ఉద్యోగులే చదరిపెట్టి సుబ్రహ్మణ్యం కమిటి సిఫారసుల మేరకు ప్రజాప్రతినిధుల కమిటీల ప్రమేయం లేకుండా చేసినందుకు వారు విచారాన్ని వ్యక్తం చేశారు.

మిగులు భూములు వంటివి ఏవిధి పూర్తిగా రెవిన్యూశాఖే చదిలిపెట్టారని, ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటుకు బిల్లు అవకాశం కల్పించడంలేదని కూడా వారు పేర్కొన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

సీలింగ్ బిల్లులో మార్పులు

వివిధ తరగతుల భూముల కుటుంబ కమతాలు

సంయుక్త సెలెక్టు కమిటి సిఫారసుల ప్రకారం ఈ దిగువ విధంగా వివిధ వర్గాల భూముల ప్రమాణిక పరిమితిని ఈ దిగువ యిస్తున్నాము :

భూమి వర్గీకరణ	రెండు పంటల మాగాణి	రెండు పంటలు పండని మాగాణి
'ఎ' వర్గం	10 ఎకరాలు	15 ఎకరాలు
'బి' వర్గం	12 ఎకరాలు	18 ఎకరాలు
'సి' వర్గం	13.5 ఎకరాలు	20 ఎకరాలు
'డి' వర్గం	15 ఎకరాలు	22.5 ఎకరాలు
'ఇ' వర్గం	16.5 ఎకరాలు	25 ఎకరాలు
'ఎఫ్' వర్గం	18 ఎకరాలు	27 ఎకరాలు
మెట్ట భూమి		
'జి' వర్గం		30 ఎకరాలు
'హెచ్' వర్గం		36 ఎకరాలు
'ఐ' వర్గం		42 ఎకరాలు
'జె' వర్గం		48 ఎకరాలు
'కె' వర్గం		54 ఎకరాలు

1972 ఆగస్టు 31 గురువారం
శ్రీ పరీధావినామ సంవత్సర శ్రావణ బహుళ సప్తమి
సప్తమి: ఉ॥ 7–23 అష్టమి: తె॥ 5–17
కృత్తిక: ఉ॥ 10–18
వర్జ్యం: రా॥ 1–28 నుంచి 2–57 వరకు
• • • •
1972 సెప్టెంబర్ 1 శుక్రవారం
శ్రీ పరీధావినామ సంవత్సర శ్రావణ బహుళ నవమి
నవమి: రా॥ 3–25 హిరోజి: ఉ॥ 9–00
వర్జ్యం: పు॥ 3–22 నుంచి 4–54 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఢిల్లీ చర్చల ఫలితం

ఢిల్లీ చర్చలు సఫలమైనవా? ఈ ప్రశ్నకు "ఔ"నని, "లే"దని కూడా జవాబు చెప్పవచ్చు.

గత డిసెంబరు 17 వ తేదీని ఇండో—పాక్ యుద్ధ విరమణ జరిగినప్పుడు జమ్మూ, కాశ్మీర్‌లలో ఎవరి సేనలు ఎక్కడ వున్నాయనే విషయాన్ని సెప్టెంబరు 4 వ తేదీలోగా తేల్చివేయాలని (దీన్ని "వాస్తవ అధీన రేఖ గుర్తింపు" అంటున్నారు) ఢిల్లీ చర్చలలో ఒక నిర్ణయం జరిగింది. తక్కిన సరిహద్దులలో యుద్ధానికి పూర్వం అవి ఏ యే స్థానాలలో వున్నవో ఆయా స్థానాలకు ఉభయపక్షాల సేనల ఉపసంహరణను సెప్టెంబర్ 14 వ తేదీలోగా పూర్తిచేయాలని ఆ చర్చలలో మరొక నిర్ణయం జరిగింది. ఈ రెండు నిర్ణయాలకు సంబంధించినంతవరకు ఢిల్లీ చర్చలు సఫలమైనట్టే.

ఇదే మాటను తక్కిన కొన్ని ముఖ్య విషయాలను గురించి గట్టిగా చెప్పలేము. ఉదాహరణకు, బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తిస్తుందా, లేదా? పాక్ యుద్ధభైదీల విడుదలకు అవసరమైన పరిస్థితులను ఇస్లామాబాద్ ఎప్పుడు కల్పిస్తుంది? గత యుద్ధసందర్భంలో నిర్వాసితులైన సింధు హిందువుల విషయమై అది ఏమి చేయబోతున్నది? జమ్మూ, కాశ్మీర్‌లలో యుద్ధ విరమణ రేఖను ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు ఇకమీదట కూడా పర్యవేక్షిస్తుండాలన్న విషయమై అది తన పట్టుదలను సడలించుకొన్నదా? అయితే, పూర్తిగానా, కొంతవరకా? కాశ్మీర్ వివాదాన్ని సామరస్య పూర్వకంగానేమి, శాశ్వతంగానేమి పరిష్కరించుకొనడానికి అది ఇప్పటికైనా ఆయత్తపడుతున్నదా? అయితే, ఏ మేరకు? ఈ విధమైన ప్రశ్నలన్నింటిని ఢిల్లీ చర్చలు సందిగ్ధంగానే మిగిల్చాయి.

అయితే, సిమ్లా ఒడంబడిక పూర్తిగా భగ్నమైపోతే, చైనా సంతోషించగలదన్న సంగతిని మనం గుర్తుంచుకోవాలి. ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్ ప్రవేశాన్ని అది నిరోధించడం, ఢిల్లీలో ఇండో—పాక్ ఉన్నతాధికారుల చర్చలు కొనసాగుతున్న సమయంలోనే తన విదేశాంగ శాఖ ఉపమంత్రిని ఇస్లామాబాద్‌కు అది పంపించడం ఎలాగైనా సిమ్లా ఒడంబడికను భగ్నం చేయవలెనన్న దుశ్చితతోనే. చైనాపలె కనీసం మరొక అగ్రరాజ్యం సిమ్లా ఒడంబడిక భగ్నం కావాలని కోరుకొంటున్నట్టు అనుమానించడానికి వీలున్నది.

ఈ పరిస్థితులలో మనం సిమ్లా ఒడంబడికను కాపాడ్డానికి గట్టి ప్రయత్నం చేయాలని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. దీని తాత్పర్యం — ఎంతటి మూల్యమైనా చెల్లించి దాన్ని కాపాడాలని కాదు. మన జాతీయ ప్రయోజనాలకు, మన ఉపఖండం భవిష్యత్తుకు ఏ విధమైన నష్టం వాటిల్లనంతవరకు ఆ ప్రయత్నాన్ని మనం సాగించాలి.

ప్రగల్భాలు పలికి, యుద్ధంలో దిగిన తర్వాత ఓడిపోయినామన్న సిగ్గు ఒక వైపున, బంగ్లాదేశ్ తమ గుప్పిటిలోనుంచి తప్పిపోయిందన్న దుగ్ధ మరొక వైపున పాక్ పరిపాలకులను పీడిస్తున్నాయి. ఇంతేకాక, మిస్టర్ భుట్టో ప్రెసిడెంట్ పదవిలో స్థిరపడినట్టు చెప్పలేము. ఇంతేకాక, ఇండియాతో స్నేహ సామరస్యాలను కోరుతున్న పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రం, బెలూచిస్తాన్, సింధు ప్రజానాయకులు కాక, పంజాబుకు చెందిన వారే—ఇండియాపై క్రోధ విద్వేషాలున్నవారే—పాక్ రాజకీయ వర్గాలలో, సైనికవర్గాలలో ఈనాటికి కూడా ప్రబలంగా వున్నారు. ఇట్టి అనేక కారణాలవల్ల భారత ఉపఖండంలోని నూతన పరిస్థితులను గుర్తించడం, అందుకు అనుగుణంగా తమ వైఖరులను, తమ విధానాలను సవరించుకొనడం పాక్ ప్రభుత్వ నాయకులకు ఎంతమాత్రం సులభం కాదు. ఇందుకు వారికి మనం వీలు నివ్వాలి, వ్యవధి నివ్వాలి.

ఢిల్లీ చర్చల ఫలితం సరిగా ఈ వీలునే, ఈ వ్యవధినే కల్పిస్తున్నది.

ఈనాడు మనం ఆశిస్తున్నట్టుగా కాక, అందుకు భిన్నంగా పాక్ పరిపాలకులు నడిస్తే ఉత్పన్నం కాగల పరిస్థితులను తిరుగులేకుండా ఎదుర్కొనడానికి మనం సర్వసన్నద్ధులమై వుండాలి. అట్టి సర్వసన్నద్ధతతో మనం వుంటే, సిమ్లా ఒడంబడిక భగ్నమైతే నష్టపడేది మనంకాదు, పాక్ పరిపాలకులే; భంగపడేది మనంకాదు, ఇస్లామాబాద్‌కు దుర్బోధలు చేస్తున్న రాజ్యాధినేతలే.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించడంలో ఏమాత్రం ఆలస్యం జరిగినా....

ఉపఖండంలో సుస్థిరశాంతి సాధనకు ప్రతిబంధకం కాగలదని ఇస్లామాబాద్‌కు న్యూఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 30—

బంగ్లాదేశ్ ప్రభుత్వం సంప్రతింపులలో పాలొని, తన ఆమోదాన్ని తెలియజేయకుండా యుద్ధ ఖైదీలు, నిర్బంధితులైన పౌరుల పునరావాస సమస్య పరిష్కారం కాజాలదని పాకిస్తాన్‌కు ఇండియా తెలియజేసినట్టు నేడు లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ప్రకటించారు.

ఇండియా—పాకిస్తాన్‌ల మధ్య అధికారుల స్థాయిలో జరిగిన చర్చలపై ఒక ప్రకటన చేస్తూ, బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించడంలో ఏమాత్రం ఆలస్యం జరిగినా ఉపఖండంలో సుహృద్భావపూరిత సంబంధాలను పునరుద్ధరించి, సుస్థిర శాంతిని సాధించడానికి అది ప్రతిబంధకం కాగలదని కూడా ఇండియా స్పష్టంచేసినట్టు శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

ఉభయ దేశాల అధికార ప్రతినిధివర్గాల మధ్య ఢిల్లీలో అయిదు రోజులపాటు జరిగిన చర్చలు ముగిసిన తర్వాత నిన్నర్నాత్రి విడుదల చేసిన సంయుక్త ప్రకటన నకలును శ్రీ స్వర్ణ సింగ్ సభవారికి అందజేశారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడాన్ని పాకిస్తాన్ వాయిదావేసినంత కాలం సిమ్లా ఒడంబడికలో నిర్ణయించిన అన్ని లక్ష్యాలను సాధించజాలమని పాకిస్తాన్‌కు ఇండియా సన్నజెప్పినట్టు అయన వెల్లడించారు.

ఉపఖండంలోని వాస్తవ పరిస్థితిని గుర్తించడంలో పాకిస్తాన్‌కు ఇక జాప్యం చేయదోదన్న ఆశాభావాన్ని శ్రీ స్వర్ణసింగ్ వ్యక్తంచేశారు.

ఉపఖండంలోని మూడు దేశాలు తమ విభేదాలను పరస్పర సంప్రతింపులద్వారా పరిష్కరించుకొనడం వాటికే శ్రేయస్కరం కాగలదని అయన అన్నారు.

కాశ్మీర్ వాస్తవాధీన రేఖ గుర్తింపు సమస్య

సంయుక్త ప్రకటనలో స్పష్టంచేసిన విధంగా, జమ్మూ—కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖను గుర్తించడాన్ని సెప్టెంబర్ నాల్గవ తేదీలోగా పూర్తిచేయవలసి వుంటుందని. అంతర్జాతీయపు పరిహద్దు ఇరువైపులకు సేనల ఉపసంహరణ సెప్టెంబర్ 15 వ తేదీలోగా పూర్తికావలసి వుంటుందని శ్రీ స్వర్ణ సింగ్ సెల్కొన్నారు.

ఉభయదేశాల అధికారులు ఆగస్టు 25, 29 తేదీల మధ్య "విస్తృతమైన, సమగ్రమైన" సంప్రతింపులు జరిపినట్టు అయన ప్రకటించారు.

భుట్టో—ఇందిర లేఖలు

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జుల్—ఏ—భుట్టోకు, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల గురించి పేర్కొంటూ, ఆగస్టు 19 వ తేదీన ప్రధాని వ్రాసిన ఒక లేఖలో సిమ్లా ఒడంబడిక జరిగిన తర్వాత సంభవించిన పరిణామాలపై పరస్పరం అభిప్రాయాలను తెలుపుకొని, పరస్పర విశ్వాసపూరిత వాతావరణంలో మిగిలివున్న సమస్యలను పరిష్కరించుకొనడంలో ఏర్పడిన విభేదాలు తొలగించుకొనడానికి ఉభయ దేశాల ప్రతినిధులు సమావేశం కావచ్చునని సూచించినట్టు వెల్లడించారు.

శ్రీ భుట్టో ఆగస్టు 22 వ తేదీన పంపిన తన సమాధానంలో సిమ్లా ఒడంబడిక చిత్తశుద్ధితో పూర్తిగా అమలుపరుచేటట్టు చూడడానికి పాకిస్తాన్ కృతనిశ్చయమై వున్నట్టు తెలియజేశారు.

ఉభయదేశాల మధ్య భావి సంబంధాలకు ఈ ఒడంబడికద్వారా ప్రాతిపదికసమకూరిందని కూడా శ్రీ భుట్టో తన సమాధానంలో పేర్కొన్నారు.

ఈ సమాధానానికి అనుగుణంగా విదేశ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ అహ్మద్, తన ప్రత్యేక సహాయకుడు శ్రీ రఫీ రఫాల నాయకత్వాన ఒక చిన్న అధికారబృందాన్ని శ్రీ భుట్టో ఢిల్లీకి పంపినట్టు అయన చెప్పారు.

శ్రీ స్వర్ణసింగ్ ఇదే మాదిరి ప్రకటనను రాజ్యసభలో కూడా చదివి వినిపించారు.

ధరల పెరుగుదల నిరోధానికి చర్యలు

కేరళ ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 30—ధరల పెరుగుదల నిరోధానికి రేషన్ దుకాణాలద్వారా కంట్రోల్ ధరలకు ఆహారధాన్యాలు, పంచదార, కిరసనాయిలు, వంటనూనెలు, వస్త్రాలు విక్రయించే ఏర్పాట్లు చేయాలని కేరళ ప్రభుత్వం కేంద్రానికి సూచించింది.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుత మీనన్ చెప్పిన ఇక్కడివర్తకులవారితో మాట్లాడుతూ, నిత్యావసర వస్తువులను ఇట్టి వంటిదే వ్యవస్థద్వారా విక్రయించే ఏర్పాటు చేయాలని తాను ప్రధానికి కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండేకు వివరించానని అన్నారు.

విగ్రహాల రవాణా నిరోధం బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 30—విగ్రహాలు, కళాఖండాల అక్రమ రవాణాను నిరోధించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది.

లోకసభ ఇదివరకే ఆమోదించిన ఈ బిల్లుకు రాజ్యసభలో విస్తృతమైన మద్దతు లభించింది.

రెండుగంటల చర్చకు సమాధానమిస్తూ విద్యామంత్రి హుమాయున్, అవహరించబడిన కళాఖండాలను తిరిగి సంపాదించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు చెప్పారు.

ఇంఫాల్ లో బాంబు ప్రేలుడు

అయిదుగురి మరణం

ఇంఫాల్, ఆగస్టు 30 — ఇక్కడి రాజభవన్ సమీపంలో ఒక బాంబు ప్రేలగా ఒక స్త్రీతో సహా అయిదుగురు మరణించారు.

తీవ్రమైన గాయాలు తగిలిన మరి ఇరువురి అస్వస్థతలో చేర్చారు.

ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భద్రతాసంఘంలో చైనా వీటో

విచారకరమని ఇండోనీసియా విదేశాంగ మంత్రి వ్యాఖ్య

జకర్తా, ఆగస్టు 30— సమితిలో బంగ్లాదేశ్‌ను చేర్చుకొనే విషయమై చైనా వీటో చేయడం విచారకరమని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబదుల్ మాలిక్ వ్యాఖ్యానించారు.

"అట్టి చిన్నపనుస్యమై" చైనా వీటో చేయడం "దురదృష్టకరం" అని అయన అన్నారు.

చైనా వీటో చేసిందంటే దాని అర్థం అతువాత సమితిలో బంగ్లాదేశ్‌ను చేర్చుకొనబోరని కాదని మాలిక్ అన్నారు.

తైవాన్ ప్రతినిధి వ్యాఖ్య

సమితిలో బంగ్లాదేశ్ చేరిక సమస్యపై భద్రతా సంఘంలో చైనా వీటో చేయడం ప్రపంచ సంస్థలో చైనా నిర్మాణాత్మకమైన పాత్రని నిర్వహించగలదని ఆశించినవారికి చిరాకు కలిగించగలదని తైవాన్ ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానించారు

ఉక్కు ఉత్పత్తి పెరుగుదల

కేంద్ర మంత్రివర్గం సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 30—కేంద్ర మంత్రివర్గం నిన్న సాయంత్రం సమావేశమై ఉక్కు గనుల శాఖ కార్యకలాపాలను, విదేశ వ్యవహారాల ప్రగతిని సమీక్షించాయి.

ఉక్కు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి పెరిగిందని మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం చెప్పినట్టు తెలుస్తున్నది. దుర్గాపూర్‌లో కార్మిక సంక్షోభం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

బాండుంగ్ ప్రాతిపదికపై ఇండియాతో సంబంధాలు

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో కొత్త వాదన

మరొకసారి కూడా వీటో ప్రయోగించగలమని చైనా ఉపవిదేశాంగ మంత్రి వెదరింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 30—

బాండుంగ్ సూత్రాల ప్రాతిపదికపై ఇండియాతో సంబంధాలు అభివృద్ధిపరచుకొనాలని తన దేశం కోరుతున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో అన్నారు.

పాకిస్తాన్ సందర్శిస్తున్న చైనా ఉపవిదేశాంగమంత్రి యియాంపెయాన్—హువా గౌరవార్థం నిన్న రావల్పిండిలో ప్రెసిడెంట్ భుట్టో విందు చేశారు. ఆ విందు సందర్భంలో ప్రెసిడెంట్ భుట్టో ప్రసంగిస్తూ, ఇండియాతో సిమ్లాలో చేసుకొన్న ఒప్పందం ఇతర దేశాలతో పాకిస్తాన్‌కున్న సంబంధాలకు అవరోధం కావని అన్నారు.

తన పొరుగు దేశాలన్నింటితో మంచి సంబంధాలు కలిగివుండాలని పాకిస్తాన్ కోరుకున్నదని, అయితే, ఈవిధాన చైనాతో పాకిస్తాన్‌కివున్న స్నేహ సంబంధాలకు హానికరంగా మాత్రం కొనసాగించదని ప్రెసిడెంట్ భుట్టో అన్నారు.

"నేపాల్, బర్మా, శ్రీలంక, సోవియెట్ యూనియన్‌లతో సంబంధాలను అభివృద్ధి పరచుకొనాలని పాకిస్తాన్ కోరుకున్నది" అని ప్రెసిడెంట్ భుట్టో అన్నారు.

"అయితే, ఏదైనా దేశం పాకిస్తాన్‌తో తన సంబంధాలను పాకిస్తాన్, చైనా సంబంధాలకు హానికరంగా వుండాలని భావించితే, అట్టి దేశాలతో సంబంధాలను తెగతెంపులు చేసుకొనగలము" అనికూడా అయనఅన్నారు.

చైనా—పాకిస్తాన్ సంబంధాలు పెక్కు పర్యాయాలు అగ్నిపరీక్షకు నిలబడ్డాయని, ప్రతి పర్యాయం ఈ సంబంధాలు మరింతగా బలపడ్డాయని, పాకిస్తాన్ సరసన చైనా నిలబడిందని, అదే విధంగా చైనా సరసన పాకిస్తాన్ నిలబడిందని అయన అన్నారు.

బంగ్లాదేశ్ గురించి విషయం అయన ప్రస్తావించి, "ముస్లిం బెంగాల్" ఉనికి ప్రమాదం గుర్తించబడలేదని. అయితే, ఇది ఏకపక్షంగా సాధ్యపడదని అన్నారు.

అయితే, అక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానం అమలులోనే వాస్తవ పరిస్థితిఏర్పడగలదని అయన అన్నారు.

చైనా ఉపవిదేశాంగ మంత్రి యియాంపెయాన్ సంగిస్తూ అక్యరాజ్య సమితిలోకి బంగ్లాదేశ్ ప్రవేశాన్ని నిరోధిస్తూ చైనా వీటో ప్రయోగించడం 'న్యాయాన్ని పరిరక్షించడానికేనని' అన్నారు.

అవసరమైతే చైనా మరొక పర్యాయం కూడా వీటో ప్రయోగించ గలదని అయన అన్నారు.

సమితి ఆమోదించిన తీర్మానాలను అమలు జరపకపోతే చైనా మరొక పర్యాయంకూడా వీటోను ప్రయోగించగలదని అయన హెచ్చరించారు.

నిక్సన్—పాకిస్తాన్ స్నేహ సంబంధాలను మరింతగా బలపరచడానికి తాను పాకిస్తాన్ సందర్శిస్తున్నట్టు అయన తెలిపారు.

పెడ్యూల్డు కులాలకు మిగులు భూమి

(1 వ పేజీ తరువాయి)

నలు షెడ్యూల్ సి రెండవ భాగం క్రిందికి వచ్చే రెండు పంటల మాగాణి భూముల విషయంలో అధీనంలో వుంచుకునే కమతాల పరిమితిని 12.5 శాతం హెచ్చించాలని నిర్ణయించారు.

పూర్తిగా వ్రయివేట్ బావులక్రింద సాగు అయే మాగాణి భూముల విషయంలో పరిమితిని 25 శాతం హెచ్చిస్తారు.

ప్రభుత్వం వనరులక్రింద సాగుచేసే తెలంగాణా ప్రాంతంలోని అట్టి వనరుల క్రింద సాగుచేసే అయిదవతరగతి భూముల విషయంలో పరిమితిని 12.5 శాతం హెచ్చించాలని నిర్ణయించారు. తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వేతర సంస్థలచే సెటిల్ చేయబడిన ప్రాంతాలలో వున్న భూముల విషయంలో ఒక తరగతి తగ్గిస్తారు.

ఒక వ్యక్తి, లేదా ఒక కుటుంబంకింద వున్న భూ కమతాలను నిర్ణయించేటపుడు ఆ వ్యక్తికి లేదా ఆ కుటుంబానికి ఒక కంపెనీలో, లేదా సంస్థలోగల వాటాలనుకూడా పరిగణనలోనికి తీసుకుంటారు.

ట్రిబ్యునల్స్ ఏర్పాటు

అవసరాజులోని ఒకటవ సవ సెక్షన్ ప్రకారం ఏర్పాటు చేసిన ప్రతి ట్రిబ్యునల్‌లోను ముగ్గురు సభ్యులు వుంటారు. వారిలో ఒకరు పదవీ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సివిల్ ఉద్యోగి గాని లేదా ఉద్యోగం చేస్తున్నవారైన కావాలి. అయితే డిప్యూటీ కలెక్టర్ హోదా కంటె తక్కువకారాదు. అటువంటి వ్యక్తిగాని, లేదా జిల్లా మున్సిఫ్‌గా పనిచేసిన లేదా పని చేస్తున్న వ్యక్తి అయినా, లేదా ఆ ఉద్యోగాని అర్హతగల వ్యక్తి అయినా కావచ్చును. అటువంటి వ్యక్తి ట్రిబ్యునల్‌కు చైర్మన్ అవుతారు.

అప్పిలేట్ ట్రిబ్యునల్

ముగ్గురు సభ్యులతో అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను కూడా నెలకొల్పాలని కమిటీ సూచించింది. ఆ ముగ్గురిలో ఒకరు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ హోదాకంటె తక్కువ కాని హోదాలో ఉద్యోగం చేసిన, లేదా చేస్తున్న వ్యక్తిఅయినా, లేదా జిల్లా జడ్జి హోదాలో పనిచేసిన లేదా పనిచేస్తున్న వ్యక్తి అయిన వుండితీరాలి. ఆ వ్యక్తి ట్రిబ్యునల్‌కు చైర్మన్ అవుతారు.

ఈ ట్రిబ్యునల్‌కు ప్రభుత్వం, లేదా అన్యాయం జరిగిందని భావించిన ఏక్షం అప్పీలు చేసుకొనే అవకాశం కల్పించాలని కూడా కమిటీ సూచించింది.

మత, ధార్మిక లేదా విద్యా సంస్థలకుగల భూములకు ఇచ్చిన మినహాయింపులను వక్ఫ్‌లనుకూడా జేర్చాలని కమిటీ సిఫారసు చేసింది.

పరిమితికి మించిన వివరాల ప్రకటన

1971 జనవరి 24 వ తేదీన లేదా అటు తరువాత ఏ వ్యక్తికి అయినా నిర్దిష్ట పరిమితికి అంటే పదేకరాల మాగాణి 25 ఎకరాల మెట్టకు మించిన కమతం రాష్ట్రంలో గాక దేశంలో ఏ భాగంలోనైనా వుంటే తనకు స్వతంగాగల భూమితోసహా మొత్తాన్ని ప్రకటించాలి. తనకు స్వతంగాగల భూమితో బాటు బదిలీచేసిన వివరాలను కూడా ప్రకటించాలి.

ట్రిబ్యునల్ అధికారం

స్వాధీనంచేసిన ఏ భూమిని అయినా స్వీకరించడానికి లేదా తిరస్కరించడానికి హక్కు ట్రిబ్యునల్‌కు మాత్రమే వున్నదని ఆ కమిటీ సూచించింది.

1. అయితే ఆ భూమి వ్యవసాయ యోగ్యంకాని భూమిగా మార్చబడివుండాలి. వ్యవసాయ యోగ్యంకాని భూమిగా ప్రకటించబడి వుండాలి.

2, భూమి ఎవరికి చెందాలన్న సమస్యపైన వివాదం వచ్చినా లేదా ఆ భూమిపైన లావాదేవీలు వుంటే, లేదా మొత్తం కమతం నుంచి చేపచేసినందువల్ల కమతం దుర్నిర్వహణ కాగలదని భావించి ఆ భూమిని స్వాధీనం చేయడానికి తలపెట్టినట్టయితే ట్రిబ్యునల్‌కు స్వీకరణయోగ్యం కాదు.

ఇరిగేషన్ సౌకర్యంలేని భూముల స్వాధీనం

నిర్దిష్టమైన తేదీ వరకు నేద్యపునీరు లభించని ఇరిగేషన్ వనరుల అయకట్టు క్రిందగల భూముల విషయంలో ఆ భూమి మాగాణి అయినపక్షంలో సీలింగ్ పరిధిలో భూమి విస్తీర్ణాన్ని నిర్ణయిస్తారు.

యజమాని మొదట అటువంటి భూమిని మాత్రమే స్వాధీనం చేయాలి. అటువిమ్మట మెట్టగా పరిగణించబడిన భూమిని, నేద్యపునీరు సమృద్ధిగా కాగా స్వాధీనార్హత పొందిన భూమిని స్వాధీనం చేయాలి. పరిమితికి మించిన మొత్తం భూమిని అప్పగించే వరకు తనకుగల భూమిలో ఏకొంతభాగమైనా బదలాయించడానికి వీలులేదు.

కొన్ని షరతులకు లోబడి పరిమితమైన హక్కులుగల యజమాని భూములను అసలు యజమానికి అప్పగించే అవకాశం వుంటుంది.

తెలంగాణా కౌలుదార్లు

తెలంగాణా ప్రాంతంలో హక్కులకు రక్షణగల కౌలుదార్ల విషయంలోకూడా కమిటీ ఒక అవకాశం ఇచ్చింది.

అసలు ఆ కౌలుదారు ఆంధ్రప్రదే(తెలంగాణా) కౌలుదారి చట్టంలోని 38వ సెక్షను ప్రకారం భూమి యజమానిగా ప్రకటించబడడానికి ఆ యజమానికి గల భూమిని కమతాల పరిమితినుంచి మినహాయించడానికి అర్హుడు అవునో కాదో ట్రిబ్యునల్ పరిశీలిస్తుంది.

షెడ్యూల్డ్ కులాలు, తెగలకు అవకాశం

మొత్తం అదనపు భూమిలో సగంపరకు షెడ్యూల్డు కులాలు, తెగలకు బదిలీచేయడం లేదా కేటాయించడం జరిగిన తరువాత మిగిలిన భూమిలో మూడింట రెండువంతుల వరకు వెనుకబడిన తరగతులకు బదిలీ గాని, కేటాయించడంగాని చేసితీరాలని కమిటీ సిఫారసు చేసింది.

భూములలో కట్టడాలు

బదిలీ చేయబడిన అదనపు భూములలో శాశ్వతమైన కట్టడాలు వుంటే నిర్ణయించబడిన విధంగా కట్టడాల కిప్పుడును భూమిని తీసుకొన్న వ్యక్తి చెల్లించాలని కూడా సూచించింది.

ప్రభుత్వానికి దత్తమైనభూమిని కౌలుకు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఇచ్చింది.

వివరాల ప్రకటనకు గడువు

ముందుముందు యజమాని స్వీకరించే భూములకు సంబంధించిన వివరాలను ప్రకటించడానికి గడువును 30 రోజుల నుంచి 60 రోజులకు పెంచాలని కమిటీ సూచించింది.

అవిభక్త కుటుంబం అధీనంలోగల భూమి

అవిభక్త కుటుంబం అధీనంలోగల అదనపు భూమిని ప్రభుత్వం నిర్ణయించిన పరిమితిగల కుటుంబం స్వాధీనం చేసే భూమి విషయంలో ఈ కమిటీ ఒక వివరణ జేసింది.

చట్టం ప్రకారం అవిభక్త కుటుంబానికి గల అదనపుభూమిని స్వాధీనం చేసిన అనంతరం, ఆ కుటుంబ సభ్యులు భూమిని పంచుకొన్న తరువాత కూడా ప్రభుత్వం నిర్ణయించిన కుటుంబానికి సీలింగ్‌పు మించిన భూమి వున్నట్టయితే ఆ కుటుంబం క్రొత్తగా వివరాలను ప్రకటింపనక్కరలేదు. ఇక క్రొత్తగా భూమిని స్వాధీనం చేయనక్కరలేదు.

బిల్లులో సూచించిన విధంగా ఎట్టిమార్పు లైనా చేసే అధికారం రెవిన్యూ బోర్డుకు గాక హైకోర్టుకు వుంటుంది.

"బిల్లులోని మొదటి షెడ్యూలును మార్చాలి"

మాగాణి భూములను ఎ. బి. సి. డి. ఎఫ్ తరగతి భూములుగాను, మెట్ట భూములను జి. హెచ్. ఐ. జె. కె. తరగతి భూములుగాను తరాలు, భిన్నాలు ప్రాతిపదికపై వర్గీకరించడానికి బిల్లులోని మొదటి షెడ్యూలును తిరిగి రూపొందించాలని కమిటీ సూచించింది.

రంగారెడ్డిపై చార్జి షీట్‌ను స్వీకరించాలి

శ్రీ సుభాస్‌చంద్రబోస్ రిట్‌పై రాష్ట్ర హైకోర్టు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30— అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుభాస్ చంద్రబోస్ దాఖలు చేసిన రిట్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ముక్తాదర్ విచారణకు స్వీకరించారు.

దొరిల్లా పెంకటరంగారెడ్డిపై దాఖలు చేసిన అభియోగపత్రాన్ని స్వీకరించి సముచిత చర్యలు గైకొనవలసిందిగా అనంతపురం మొదటి తరగతి జుడిషియల్ మేజిస్ట్రేట్‌ను న్యాయమూర్తి ఆదేశించారు.

కడచిన సంవత్సరం కొత్తపల్లిలో హత్య జరిగిన సందర్భంగా పెద్దాయికి రంగారెడ్డి ఆశ్రయం కల్పించాడని, పోలీసు సబ్‌స్పెక్టర్‌పై రంగారెడ్డి అహాయిత్యం చేశాడని, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ముగ్గురు సబ్‌స్పెక్టర్లపై తప్పుడు ఫిర్యాదులు చేశాడని చార్జిషీటు దాఖలుచేశారు.

జీవవాక్యం

అల్లూరి సత్యనారాయణరాజు పేర పాలకొల్లులో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి కృషి

పాలకొల్లు లలిత కళలకు పుట్టినిల్లుగా పేరు ప్రఖ్యాతులు గాంచినది. అటువంటి కళాక్షేత్రంలో ఇంతవరకు థియేటర్ లేక కళాకారులు ఎన్నో ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం మారుమూల కళాకారులు ఆంధ్ర ప్రదేశ్ నలుమూలలనుంచి ప్రవాసాంధ్రులనుంచి కూడా వచ్చి పాలకొల్లుపట్టణంలో మూడు పరిషత్తులవారు నిర్వహిస్తున్న నాటకాలు, నాటికల పోటీలలో పాల్గొంటున్నారు.

మాజీ మంత్రి కీ॥శే॥ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పుట్టిన, పెరిగిన పట్టణం పాలకొల్లు. పాలకొల్లులో చిరస్మరణీయమైన కట్టడం అయినచోట ఇంతవరకు లేదు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అనేక కళాసంస్థలకు అధ్యక్షులుగా వుండి, వాటిని వృద్ధిలోకి రెప్పి కళాకారుల హృదయాలను చూరగొన్న కళాపిపాసి. రాహుల్ సాంకృత్యాయన్ రచించిన 'దోల్గానుంచి గంగాతీరంవరకు' అనే ప్రఖ్యాత నవలను హిందీనుంచి తెలుగులోకి అనువదించి, సాహిత్యప్రియులకు పంచిపెట్టి గతించారు.

అయన చిరిత చిరస్మరణీయమైన కట్టడం పాలకొల్లులో పుండకలరని 1971 డిసెంబరు 27 వ తేదీన అప్పటి సమాచార శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు, రాజుగారి అల్లూరి సత్యనారాయణరాజు చిరిత ప్రేమికుల సమక్షంలో పాలకొల్లులో ఓపెన్ ఎయిర్ థియేటరును ఏర్పాటుచేయవలసినదిగా కోరారు. ప్రజల నుంచి సహకారం లభిస్తే ఈ విషయంలో చేయగలిగినంత సహాయం చేస్తామని మంత్రి గారు హామీ ఇచ్చారు.

కరణం ఆగస్టు 21 వ తేదీన పట్టణ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎల్. గోవిందరాజన్ గారు ఒక లేఖ వ్రాస్తూ, పాలకొల్లు టౌన్ ఎయిర్ థియేటరును చక్కగా నిర్మించడానికి 25 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు.

పాలకొల్లు మునిసిపల్ కౌన్సిల్ తమ బడ్జెటులో 15 వేల రూపాయలను ఈ ఓపెన్ థియేటర్ నిర్మాణం నిమిత్తం ఇవ్వడానికి కార్యదర్శిచేసి వున్నారు.

పాలకొల్లు వాడుకన్న ప్రఖ్యాత సినీ నటులు శ్రీ పిన్నిశెట్టి శ్రీరామమూర్తి, సినీ నటులు శ్రీ చలం, శ్రీ అల్లు రామలింగయ్య, శ్రీ దుర్గాపి సుబ్బారాయుడు, శ్రీ కోట్ల సత్యం, శ్రీ సర్ల రామ్మూర్తి ప్రభృతులు పాలకొల్లులో ప్రదర్శనను ఏర్పాటుచేసి పాలక వేల రూపాయలను లక్ష్యంగా వసూలుచేసేందుకు కృషిచేస్తున్నారు.

ఈ సందర్భంలో వీరికి ప్రజలు లోడాపరలేనిదిగా. పాలకొల్లులో కీ॥శే॥ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పేరిట ఓపెన్‌ఎయిర్‌థియేటరును అనతికాలంలోనే నిర్మించడానికి అవసరం కల్పించవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నారు.

అడబాల శ్రీ వీరాస్వామి రాజా,
పాలకొల్లు, పట్టణ గోదావరి

రాశిఫలం

31—8—1972 గురువారం

1894 శక భాద్రపద 9

రాహుకాలం: పు॥ 1–30 ల 3–00. వర్జ్యం: రాత్రి: 1–26 ల 2–57.

యమగండం: ఉదయం 6–00ల 7–30.రాత్రి 10–30

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు

బడ్జెట్టు తర్వాత కూడా కేటాయించగలమని రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 4—

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి, నాగార్జున సాగర్ ఆనకట్ట ఎత్తు పెంచడానికి బడ్జెట్టులో కేటాయింపుల కంటే ఇక ముందు ప్రభుత్వం హెచ్చు నిధులు కేటాయించగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శ్రీశైలం ప్రాజెక్టును ఈ సంవత్సరం బడ్జెట్టులో కేటాయించిన రు 425 లక్షలు సరిపోదని ముఖ్యమంత్రి అంగీకరిస్తే ఇందుకుమిత్త ఈ ఏడాదిలో మరింత నిధులు కేటాయించ లమని వివరించారు.

నాగార్జునసాగర్ కుడిమట్టం 520 అడుగులకు పెరిగిన పక్షంలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం ప్రమాదానికి దారితీయగలదని శ్రీ వాలాల గోపాలకృష్ణయ్య చేసిన హెచ్చరికను గురించి ప్రస్తావిస్తూ ఆ విషయంపై వివరంగా చెప్పారు.

ఓవర్ డ్రాఫ్ట్ నిరాకరణకు ప్రభుత్వం చర్యలు

శ్రీయుతులు వాలాల గోపాలకృష్ణయ్య ఎ. భిగి వంతరావు డాక్టర్ టి. వి. ఎస్. బలవంతరావు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, గత ఏప్రిల్ నాటికి ఓవర్ డ్రాఫ్టు క్రింద ఆంధ్ర ప్రదేశ్ రు 66.70 కోట్లు చెలించవలసి వున్నదని, ఇకముందు ఓవర్ డ్రాఫ్టును నివారించేందుకు ఎటువంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నదని చెప్పారు.

ఓవర్ డ్రాఫ్టు నివారించడానికి ప్రభుత్వం పెక్కు చర్యలను తీసుకోగలిగినదని ఎక్సైజు ఋణాల ముట్టుగు వాటి వసూళ్ళను జాగ్రత్తగా పరిశీలిస్తూ వీటిని చెల్లించవలసిన వారిపై తగు చర్యలు గైకొనడం జరుగుతున్నదని అన్నారు.

ట్రెజరీలో కూడా పర్యవేక్షణకు ఏర్పాటు చేశామని, అయా జిల్లాలకు బడ్జెట్టులో చేసిన కేటాయింపుల వివారణ కార్యక్రమాన్ని ట్రెజరీ అకౌంట్స్ డైరెక్టరీ ద్వారా ఆయా శాఖ అధికారులకు తెలియజేయ గలరని ముఖ్యమంత్రి వివరించారు

బడ్జెట్టు లోటు పరిహరించగా, ఈ లోటును భర్తీ చేయడానికి గైకొన్న చర్యలు కేవలం కావడంవల్ల సాధారణంగా ఓవర్ డ్రాఫ్టుల అవసరం కలుగుకున్నదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలియజేశారు.

నిజాం ఆస్తి చెరపేసే ప్రయత్నం

ఆధారంలేదని హైకోర్టులో దరఖాస్తుల కొట్టివేత

హైదరాబాద్, జులై 4— నిజాం మీర్ బర్కత్ అలీఖాన్ విలువైన నగలను దొంగతనంగా దేశం దాటించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించబడిన మూడు దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ కృష్ణారావు నిన్న కొట్టివేశారు.

నిజాం స్టేట్‌కు చెందిన విలువైన ఆభరణాలను చేరవేయడానికి ప్రయత్నం చేస్తున్నారనడానికి ఆధారం లేదని జడ్జి అభిప్రాయ పడ్డారు.

అరవ నైజాం భార్య వర్దార్ బేగం వారసులని చెప్పే నవాబ్ మీర్ మెహబూబ్ అలీఖాన్ మరిఇద్దరు ఈ దరఖాస్తుల దాఖలు చేశారు.

వర్దారి బేగం న్యాయ తరఫున వాదిస్తూ తమకు న్యాయమైన వాటా వున్నదని వాదించారు.

ఈ మూడు దరఖాస్తులను కొట్టివేస్తూ జడ్జి దరఖాస్తుదారులు పేర్కొన్నట్టు అక్రమ ఏమీ ప్రమాదం లేదని పేర్కొన్నారు.

వరంగల్లులో ఇద్దరు బాలికల దారుణ హత్య

వరంగల్లు, జులై 4— వరంగల్లు పట్టణంలోని హనుమకొండ ప్రాంతంలో హైస్కూల్ సమీపంలోవున్న సందులో ఇద్దరు బాలికల శవాలు విన్న పాయింత్రం కనిపించాయి ఈ బాలికలను ఎవరో దుండగులు దారుణంగా హత్యచేశారు. ఒక బాలిక పేరు సుమారు వయస్సు ఎదేళ్ళు. మరొక బాలిక పేరు శోభ వయస్సు ఐదేళ్ళు.

ఈ బాలికల ధరించిన బంగారు చెవుల రింగులు, వెండిసరిగలను ఎవరో దుండగులు అపహరించారు. వగలను తీసే ముందు ఈ బాలికలకు కిరోసిన్ ఇచ్చి పుట్టారని అనుకుంటున్నారు. ఈ బాలికల తలలపై గాయాలు వున్నవి. వీరి తలలను ఒక రాతికేసి కొట్టినట్టుగా కనిపిస్తున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెనేతపరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 4— రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేనేత వస్త్రాలను మాత్రమే వాడాలని కొన్ని శాఖలకు ఉత్తర్వు చేసినట్టు నేడు తెలియవచ్చింది

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న దుస్థితిని వివారించడానికి ఈ చర్య తీసుకొంటున్నట్టు చెప్పబడుతున్నది.

సహకార రంగంలో 377 కోట్లు పెట్టుబడి

లోకసభలో మంత్రి శ్రీ గురుపాదస్వామి వెల్లడి

న్యూఢిల్లీ, జులై 4 — కోఆపరేటివ్ రంగంలో పెట్టబడిపెట్టిన పెట్టుబడి 377 కోట్లు వుందని అందనా వేసినట్టు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ సహాయ మంత్రి ఎస్. గురుపాదస్వామి నేడు లోకసభలో శ్రీ పీతాంబరసింగ్ పాదర్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో కోఆపరేటివ్ డెవలప్‌మెంటు ఎత్తకాలు 2065కోట్లు కేటాయించ బడినట్టు అయన తెలియ జేశారు.

దీంట్లో రాష్ట్ర ప్రభుత్వాల వాటా 79కోట్లు ఉండగలదని అయన అన్నారు

సాలార్ జంగ్ మ్యూజియం బోర్డు అత్యవసర సమావేశం

హైదరాబాద్, జులై 4— సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు అత్యవసర సమావేశం జులై ఆరవ తేదీన ఇక్కడ జరుగుతుంది. ఇదివరలో ఈ మ్యూజియంలో జరిగిన దొంగతనాలను గురించి చర్చిస్తారని ముఖ్యమంత్రి శాసనసభలో నేడు తెలియజేశారు.

కొన్ని రోజుల కిందట శ్రీ లక్ష్మన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా అయన ఈ విషయం తెలియజేశారు.

అభివృద్ధికి నిర్వచనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3 — అభివృద్ధికి ప్రధానమోసానం అసంతృప్తి నిచ్చు, అసంతృప్తిలేకుంటే అభివృద్ధి లేదని ముఖ్యమంత్రి శాసన సభలో నే దొక పాతసిద్ధాంతాన్ని గుర్తుకు తెచ్చారు.

శ్రీ వాలాల : ఇప్పుడు ఆహారం విషయంలో ప్రజలు అసంతృప్తిగా వుండడం కూడా అభివృద్ధిలో భాగమంటారా?

మంత్రి సిద్ధారెడ్డి కారుపై దాడికి ప్రయత్నం

హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తుండగా

ఖమ్మం, జులై 4 — రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. సిద్ధారెడ్డి విన్న హైదరాబాదు నుంచి ఖమ్మం వస్తుండగా రాత్రి 7.45 నిమిషాలకు ఖమ్మం 17 మైళ్ళ దూరంలో గల కూసుమంచి వద్ద గుండాలు అయన కారుపై దాడిచేశారు. రోడ్డుపై చిన వంతెన వద్దకు కారు సమీపించగా రాళ్ళు అడ్డంపెట్టబడి ఉన్నాయి. కారు ఆగగానే గుండాలు కారుమీద దాడిచేశారు.

కారు డ్రైవరు చాకచక్యంగా గుండాలను తప్పించుకొని సురక్షితంగా ఖమ్మానికి తీసుకొని వచ్చారు. కారులో మంత్రి వెంట శ్రీ లక్కిరెడ్డి పరవయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ. ఎం. పి. శ్రీమతి రాధాబాయి. అనందరావు ఎల్. పి. ఇన్చార్జి. వీరింతా సురక్షితంగానే ఖమ్మం చేరుకున్నారు.

ఈ సమాచారం అందగానే మావారం పెందలాడే కూసుమంచిప్రాంతానికి దర్యాప్తు చేయడానికై వెళ్ళారు.

చేనేత పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

జులైనుంచి నూలుపై అమ్మకం పన్ను తగ్గించినట్టు మంత్రి గురుమూర్తి ప్రకటన

రద్దు అయిన రిబేట్ స్కీముకు ప్రత్యామ్నాయ చర్య విషయమై తాము ఆలోచిస్తున్నట్టు అసెంబ్లీలో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 4—

చేనేత పారిశ్రామికులకు సహాయచర్యగా జులై ఒకటవ తేదీ నుంచి ప్రతి నూలుపై అమ్మకంపన్ను తేలికను మూడునుంచి రెండు శాతానికి రాష్ట్ర ప్రభుత్వం తగ్గించినట్టు నేడు అసెంబ్లీలో పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రకటించారు.

శ్రీ గొట్టిపాటి లక్ష్మన్న, మరి ముగ్గురు పట్టుబడి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న క్లిష్ట స్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి శ్రీ పరుచూరి వెంకటరత్నం సాగిస్తున్న నిరాహార దీక్షపై ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ, క్రిందటి నెలనుంచి రద్దు అయిన రిబేటు స్కీముకు ప్రత్యామ్నాయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఈ సంవత్సరం రిబేటు స్కీము కింద 30.29 లక్షలు మంజూరైనవని, బడ్జెట్టులో కేటాయించిన మొత్తంలో సగం భాగంగా 4 లక్షలను ఈ నెల ఆఖరులోగా పంపిణీ చేయనున్నామని అయన ప్రకటించారు.

శ్రీ వెంకటరత్నం లేవనెత్తిన అంశాలను గురించి ప్రస్తావిస్తూ, ఎవరి మగ్గాలు సహకార రంగంలో మాత్రమే నెలకొనగలవని మంత్రి చెప్పారు.

రిజర్వ్ నిధి నుంచి మొత్తాలు ఉపసంహరణకు సహకారసంఘాల రిజిస్ట్రార్ అనుమతించినట్టు అయన తెలియజేశారు.

అంతట ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి జోక్యంచేసికొని మాట్లాడుతూ, సంవత్సరం చేనేత వస్త్రాలు విశేషంగా కల్వలవి అయిన విషయం విజ్ఞప్తి చేశారు.

ప్రారంభంలో శ్రీ లక్ష్మన్న, శ్రీ వాలాల గోపాలకృష్ణయ్య చేనేత పారిశ్రామికుల సమస్యలను వివరించారు.

తృతీయ ప్రణాళికలో చేనేత కార్మికులకు కేటాయించిన సొమ్ములో వాడకుండా మిగిలిపోయిన 241 లక్షల రూపాయలను ఇతర అవసరాలకు మళ్ళించినట్టు శ్రీ ప్రగడ కోటయ్య పేర్కొన్నారు చేశారు.

చేనేత కార్మికుల కోసం కేటాయించిన నిధులను వారి శ్రేయస్సు కే వినియోగించాలని అయన కోరారు.

దక్షిణ బర్మాలో చైనా వ్యతిరేక ప్రదర్శనలు

విద్యార్థులచే మావో బొమ్మ దహనం

రంగూన్, జులై 3—దక్షిణ బర్మాలోని మేరిమేన్‌లో 500 మంది యూనివర్సిటీ విద్యార్థులు నేడు చైనా వ్యతిరేక ప్రదర్శన జరిపి మావోసేటుంగు గడ్డి బొమ్మలను తగులబెట్టారు.

పికెటింగ్ ప్రదర్శనల్ని అందిస్తూ వివాదాలు చేశారు.

"మావో యిజం నశించాలని కూడా వివాదాలు చేశారు.

ఇవాళ బర్మాలో మొత్తం ఎనిమిది పట్టణాలలో ప్రదర్శనలు జరిగినట్టు వార్తలు అందినవి. అయితే ఎక్కడా దౌర్జన్యం జరిగినట్టు వార్తలు లేవు.

గత వారంలో జరిగిన దౌర్జన్య చర్యల తర్వాత రంగూన్‌లో పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

అయితే ఇప్పటికీ నగరంలో సైనిక శాసనం అమలులో వున్నది.

కోస్తా ప్రాంతంలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలలో జీడిమామిడి పెంచే అవకాశం కలదని అయన అన్నారు.

నిత్యావసర వస్తువుల కొనుగోలు, పంపిణీ

రాష్ట్ర స్థాయిలో భారీఎత్తున నిర్వహణకు ప్రభుత్వంయోచిస్తున్నట్టు అసెంబ్లీలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3 —

అపరాలు, వంటనూనెలు, మిర్చి, చింతపండు వంటి నిత్యావసర వస్తువులను రాష్ట్ర స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలుచేసి, పంపిణీ నిర్వహించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఆహారశాఖ మంత్రి శ్రీ వి. వి. రాజా నేడు శాసనసభలో సివిల్ సప్లయిస్ శాఖకు గ్రాంట్ల కోసం పద్దులను ప్రవేశపెడుతూ ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు.

బియ్యం సేకరణ లేక ఏ ఇతర వస్తు సేకరణ కార్యక్రమమయిన ఉత్పత్తితో పోలిందని పక్షంలో సఫలం కాదని శ్రీ రాజా చెప్పారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి నిర్ణయాలు కాదనే ఏ ప్రభుత్వ సంస్థ అయినా ఉత్పత్తిదారునకు తూడా సహాయకారిగా వ్యవహరించాలని అయన అన్నారు.

ప్రొక్యూరిమెంట్ సంస్థ ఉత్పత్తిదారునికి కావలసిన సహాయాన్ని కల్పించే దాన్ని తను ఎందుకు చేపట్టరాదనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు కూడా మంత్రి చెప్పారు.

సంపిణీ పథకం ముసాయిదా పూర్తి అయిన విమ్మట, దాని పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అయన అన్నారు.

బియ్యం ఉత్పత్తి గత సంవత్సరం రాష్ట్రంలో 41.25 లక్షల టన్నులని, జొన్నలు 19.46 లక్షల టన్నులని మంత్రి తెలియజేశారు.

ఈ సంవత్సరం ఎగుమతుల నిమిత్తమేమి, రాష్ట్రాలకోసమేమి ఎనిమిది లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు అయన వెలిడించారు.

అయితే ప్రభుత్వం ఇంతవరకు 6.10 వేల టన్నుల బియ్యం మాత్రమే సేకరించింది. అయిన నెలలకు కూడా తక్కువ వ్యవధిలో దాదాపు మూడు లక్షల టన్నుల బియ్యం సేకరించవలసి వున్నందున, పెద్ద పెద్ద ఉత్పత్తిదారులు, స్టాకిస్టులు తమ వద్దనుల ధాన్యం, బియ్యం నిలువలను ప్రకటించి; వాటిని మిలలకు అమ్మడానికి జిల్లాలలో ఎక్కువ ప్రచారం చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచన లిచ్చినట్టు మంత్రి తెలియజేశారు.

చిన్న తరగతి ఉత్పత్తిదారులు తోలికి మాత్రం పెళ్ళవద్దని సూచన లిచ్చినట్టుకూడా అయన చెప్పారు

ధరల పెరుగుదలను, వాటిని తగ్గించడానికి తీసుకొన్న చర్యలను ప్రస్తావించి, ధరల సూచి గత సంవత్సరం జనవరిలో 180 పాయింట్లు వుండగా దీసెంబరు నాటికి 196 పాయింట్లకు పెరిగిందని చెప్పారు.

అధిక వ్యవసాయోత్పత్తికి రైతులకు సౌకర్యాలు

ఈ ఏడాదిలో ఎరువుల సరఫరాను ఇతోధికం చెయడానికి ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, జులై 4—

దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడానికి 1967-68లో ఎరువులు, విత్తనాలు, ఋణసదుపాయాలను ఇతోధికం చేయనున్నారు.

ఆరు, ఏడు రేడీలో ఇక్కడ జరుగనున్న ముఖ్యమంత్రుల, వ్యవసాయ మంత్రులసమావేశంలో వ్యవసాయోత్పత్తి, మైనర్, ఇరిగేషన్ వ్యవసాయయంత్రాంగం, పీట వినియోగం, భూముల బాగుపేత, వ్యవసాయ పరిశోధన, పనుపయోగం మొదలైన అంశాలను గురించి చర్చిస్తారు.

జులైలో కేంద్రం నుంచి ఆహార ధాన్యాల కేటాయింపులకు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రులస్థాయి సంఘం చర్చిస్తుంది.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంఅత్యవసరమని ప్రధాని ఇందిరా గాంధి నొక్కి వక్కాణించగలరని అనుకుంటున్నారు.

జులై మొదటి పక్షంలో తీవ్ర ఆహార పరిస్థితిని ఎదుర్కొనడానికి రాష్ట్రాలు సాధ్యమైనంత ఎక్కువగా ఆహార పదార్థాలు సేకరించాలని కూడా అమి కోరవచ్చు.

1967-68 ఖరీఫ్ పంట కాలంలో దేశంలో అధిక దిగుబడినిచ్చే వంగడాలను 78 లక్షల ఎకరాలలోను, రాబినంటకాలంలో 83 లక్షల ఎకరాలలోను సాగు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలవల్ల అదనంగా 30 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొని రావచ్చు.

మైనర్ ఇరిగేషన్ పథకాలలో 2 3 లక్షల పంపుసెట్లు ప్రభుత్వం ఆర్డర్లలో 1400గొట్టపుబావులు. ప్రయివేటుగా 22 వేల గొట్టపుబావులకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలఎత్తకం అమలుకు, ఎక్కువ వంటల సాగుకు, తదితర సాగు కార్యక్రమాలకు ఎరువులను విరివిగా సరఫరాచేస్తారు.

1965-66లో ఆరు లక్షలటన్నుల నైట్రోజన్ ఎరువులు 1966-67 తొమ్మిది లక్షల టన్నులు సరఫరా కాగా 1967-68లో 13.5 లక్షల టన్నుల ఎరువులు సరఫరా కావచ్చు. ఇతర ఎరువుల వినియోగం కూడా పెరగవచ్చు.

ఋణ ప్రాతిపదికపై స్కాలర్‌షిప్పులు

ఈ ఏడాది 18,500 వరకు ఇవ్వడానికి కేంద్రం యోచన

న్యూఢిల్లీ, జులై 4— నేషనల్ లోన్ స్కాలర్ షిప్ పథకంకింద 1967-68 సంవత్సరంలో 18.500 అవార్డులు ఇవ్వాలని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ యోచిస్తున్నది.

ఈ సంవత్సరం బడ్జెట్టు అంచనాలలో 5.68 కోట్ల రూపాయల కేటాయింపుం జరిగింది. దీనిలో గత సంవత్సరాలలో ఇచ్చిన అవార్డుల రెన్యూల్‌పై కర్చుకూడా చేస్తారు జరిగింది.

ఋణరూపంలో ఇచ్చే ఈ స్కాలర్ షిప్‌లు మెట్రిక్యులేషన్ తరగతుల తరువాత క్లాసులనుంచి పి. హెచ్. డి. స్థాయివరకు అర్ట్సు, సైన్సు, కామర్సు, ఇంజనీరింగ్, సాంకేతిక విద్య, వైద్యం, వ్యవసాయం, న్యాయశాస్త్రవిద్య మొదలగు కోర్సులకు ఇస్తారు.

ఈ ఋణం విలువ సంవత్సరానికి 720 రూపాయలనుంచి 1750 రూపాయలవరకు వుంటుంది. నెలవారీ వాయిదాలలో ఋణం ఇస్తారు తిరిగి ఈ ఋణాన్ని సంపాదన ప్రారంభమైన తర్వాతగాని, లేక చదువు పూర్తి అయిన తర్వాత మూడేళ్ళకుగాని ఋణం తీసుకున్న వ్యక్తి చెల్లించవలసి వున్నది.

పక్రమంగా చెల్లించే ఋణంపై వడ్డీ వుండదు

చదువు పూర్తి అయిన అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన యెడల వారు ఋణాన్ని తిరిగి చెల్లించవలసిన అవసరం వుండదు.

బందరు జాతీయ కళాశాలలో బి. ఇడి తరగతులు

ప్రభుత్వం అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జులై 3— స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలలో బి. ఇడి. కోర్సును ప్రారంభించవలసినదిగా ప్రభుత్వ విద్యాశాఖవారు గత 28 వ తేదీన జారీ చేసిన ఉత్తర్వు ఈ రోజున కళాశాలకు చేరినది.

ఈ నెల 20 వ తేదీ వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.

కళాశాలలో సం. హై స్కూళ్లలోను, స్థానిక సంస్థల స్కూళ్లలోను, జిల్లాపరిషత్తు హైస్కూళ్లలోను ప్రయివేటు కళాశాలల హైస్కూళ్లలోను బి. ఇ. డి. అభ్యర్థులకే పట్టభద్రులను ఉపయోగించుకునే వెసులుబాటు తీసివేయబడింది.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం, జిల్లా ఎడిషన్లు అధ్యక్షులు శ్రీ ఎన్నమనేని కోటేశ్వరరావు, ఆంధ్ర జాతీయ కళాశాల పాలకవర్గం, కళాశాల పూర్వవిద్యార్థిసంఘాల కృషివలితంగా కృష్ణా జిల్లాలో బి. ఇడి కోర్సు ప్రవేశపెట్టబడినది.

ఆగస్టు 4 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రామయ్య బి. ఇడి. కోర్సును ఆంధ్రజాతీయ కళాశాలలో ప్రారంభించుటకు ఏర్పాటుచేసిన ఉత్సవానికి హాజరవుతారు.

నక్సల్‌బారిలో 25మందితీవ్రవాదుల లొంగుబాటు

బెయిల్‌పై విడుదల

సిలిగురి జులై 3 — సిలిగురిసబ్ డివిజన్‌లో ఇటీవల జరిగిన అల్లరిలో ప్రముఖ పాత్రవహించిన భారీ బహదూర్ అనే తీవ్రవాది నేడు స్థానిక మేజిస్ట్రేటుకు లొంగిపోయారు. తత్పశ్చాత్ అయనను బెయిల్‌పై విడుదల చేశారు.

తీవ్రవాదులు లొంగుబాటుకు ఇచ్చిన గడువు రేపటితో ముగుస్తుంది. ఆ తర్వాత తీవ్రవాదులను అణచివేయడానికి అవసరమైన చర్యలు గైకొనడానికి పోలీసులకు ప్రభుత్వం అధికారమిచ్చింది.

పోలీసులకు దొరకకుండా వున్న 102 మందిలో ఇప్పటికి 25 మంది పోలీసులకు గాని న్యాయస్థానంకుగాని లొంగిపోయారు. వారిని పోలీసులు బెయిలుపై విడుదల చేశారు.

5 వ తేదీన పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం పరిశీలన

నక్సల్‌బారి పరిస్థితి గురించి పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం అయిదవ తేదీన సమీక్షించగలదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడు కలకత్తాలో పత్రికల వారితో చెప్పారు.

గత వారంలో నక్సల్‌బారీ సందర్శించిన మంత్రివర్గం ప్రతినిధివర్గాలతో అక్కడి పరిస్థితిని గురించి మంత్రి వర్గానికి వివరిస్తుంది.

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం సమీక్ష

న్యూఢిల్లీ, జులై 3— కేంద్ర మంత్రివర్గానికి చెందిన అంతరంగిక వ్యవహారాల సంఘం నేడు ఇందిరా గాంధి అధ్యక్షతన సమావేశమై నక్సల్‌బారీ పరిస్థితిని గురించి సమీక్షించింది.

నక్సల్‌బారీ నుంచి కేంద్ర ప్రభుత్వానికి అందిన తాజా సమాచారాన్ని వీరు పరిశీలించినట్టు తెలుస్తున్నది.

అయితే ఈ పరిస్థితిపై ఎట్టి నిర్ణయాలు జరగలేదు.

ఆలీనరాజ్యాల తీర్మానానికి మరికొన్ని సవరణలు

పశ్చిమ ఆసియా సమస్యలన్నింటిని భద్రతాసంఘం పరిశీలించాలని విజ్ఞప్తి

జనరల్ అసెంబ్లీలో ఏ ప్రతిపాదనకు తగు మెజారిటీ లభించకపోవచ్చునట

న్యూయార్క్, జులై 3—

అరబ్ ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణపై మరికొన్ని సవరణలతో ఆలీన రాజ్యాలు తమ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీకి సమర్పించినవి.

స్పెయిన్, ఆఫ్రికన్ రాజ్యాలకు చెందిన పంపాదించడానికి ఈ సవరణలు చేశారు. అయినప్పటికి ఈ తీర్మానానికి మూడింట రెండు వంతులమెజారిటీ రావడం సందేహాస్పదమే.

లాటిన్ అమెరికన్ రాజ్యాల తీర్మానానికి కూడా అవసరమైన మెజారిటీ లభించగలదని అనుకొంటున్నారు.

15 ఆలీన రాజ్యాలు నేటి ఉదయం సమర్పించిన సవరణలో పశ్చిమ ఆసియాకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని భద్రతా సంఘాన్ని అభ్యర్థించింది.

ఇజ్రాయెలీ సేనల ఉపసంహరణ తరువాత మాత్రమే భద్రతామండలి పశ్చిమ ఆసియాలో శాంతియుత సాధనకు కృషి చేయాలన్న బందినను ఉపసంహరించుకొన్నారు.

ఆలీన దేశాలు, అరబ్ దేశాలు, సోవియెట్ కూటం లాటిన్ అమెరికా దేశాల ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నందువల్ల దానికి మూడింట రెండు వంతుల మెజారిటీ లభించినదని భావిస్తున్నారు. లాటిన్ అమెరికా రాజ్యాల ప్రతిపాదనను అమెరికా బలపరుస్తున్నది. తీర్మానంపై ఓటింగ్ నేటిసాయంత్రం సమావేశంలో జరుగుతుంది.

ఒంగోలు సమీపంలో ఆర్.టి.సి. బస్సుతో జీపు ఢీ

ముగ్గురి దుర్మరణం : ఆరుగురికి గాయాలు

హైదరాబాద్, జులై 3— ఒంగోలు సమీపంలో గత ఆదివారం నాడు ఒక ఆర్. టి. సి బస్సును జీపు ఢీకొనడంతో ఆ జీపులో ప్రయాణం చేస్తున్న వారిలో ముగ్గురు మరణించారు. మరి ఆరుగురు గాయపడినారు.

ఆ జీపు శ్రీశైలం నుంచి తిరుగుప్రయాణం తిరుగుతున్నదని బస్సు దానికి ఎదురుగా వస్తున్నదని అధికార రీత్యా వచిన వర్తమానం తెలియ చేస్తున్నది.

జీపు డ్రైవర్‌ను, బస్సు డ్రైవర్‌ను అరెస్టు చేసి ఆ తర్వాత బెయిల్‌పై విడుదల చేశారు.

అతివాద కమ్యూనిస్టుల అమానుష చర్యలు : పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ఎం. పి. వివరణ

న్యూఢిల్లీ, జులై 3— లోకసభ సభ్యుడు శ్రీ సమల కాంతిఘోష్, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ వెంకట సుబ్బయ్యకు ఒక లేఖ వ్రాస్తూ, హుగ్లీ జిల్లా పి. ఎస్. ఉత్తరపరాలో 8 సెప్టెంబరులో గల భద్రతాపై వద్ద జూన్ 24 వ తేదీన అతివాద కమ్యూనిస్టులు తనను తీవ్రంగా కొట్టిన విషయాన్ని వివరంగా పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాలులో శాంతి భద్రతల పరిస్థితి విషయంలో అరాచక వాతావరణం నెలకొని వున్నదనడానికి ఇది తార్కాణమని అక్కడి ప్రజలరక్షణ విషయంలో ప్రత్యేకించి అధికారంలో లేని రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులకు రక్షణకు హామీ ఏ మాత్రం లేదని అయన అన్నారు.

తన ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ, శ్రీ ఘోష్, శరీరంలోని ప్రతి అవయవం తీవ్రమైన దాడికు లోనై వుండగా, ఎటూ కదలలేని స్థితిలో తాను ప్రమాదకర పరిస్థితిలో ఆస్పత్రిలో వున్నట్టు తెలియ జేశారు.

ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ, 24వ తేదీన అక్కడ స్థానిక కాంగ్రెసు సంస్థ ఆధ్వర్యాన ఒకబహిరంగ సభను ఏర్పాటు చేయగా, అదినుంచి అతివాద కమ్యూనిస్టులు కొందరు అల్లరి చేసే తలపుతో విరామాలు చేయడం ప్రారంభించారని, వారి అల్లర్లు కారణంగా సభను ఆపవలసి వచ్చిందని అన్నారు.

సభను ఆపిన తర్వాత అతివాద కమ్యూనిస్టులు శ్రీ ఘోష్‌ను అయన మిత్రులను వెంటబడి తరిమి గంగానది ఒడ్డున పట్టుకొని ఘోష్ ను ఇతరులను నుంచి వేరు చేశారు.

ముందుగా తనవద్ద గల గడియారం, పెన్ను, కళ్ళజోడు, సొమ్ము ఇతర వస్తువులు లాగుకొని ఒంటి మీద బట్టలు కూడా లాగి వేసి దిగంబరుడ్ని చేశారని, తర్వాత విచక్షణతో తను, చెప్పులతోను, కర్రలతోను, 40 50 మంది పై బడి కొట్టారని శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

శ్రీ ఘోష్‌ను తీవ్రంగా కొట్టినతర్వాత అక్కడికు కొంతదూరంలో గల జి. టి. రోడ్డువరకు ఈడ్చుకొని వెళ్ళారు. తర్వాత వందలాది ప్రజలముందు అయనను దిగంబరంగా పూరేగించారు. భయ విభ్రాంతులైన ప్రజలు నోరెత్తడానికి కూడా సాహసించలేక పోయారు.

"అప్పుడప్పుడు నన్ను మోకాలిపట్టువేసి, తర్వాత ముఖంమీద, నడుం మీద బూటుకాళ్ళతో తన్నారు. దీనివల్ల ముందువున్న రెండు కదిలిపోయాయి. అంతేగాక ముఖంమీద, గాయాలు తగిలాయి. కుడికన్ను ఇప్పటికి కనపడడం లేదు" అని ఘోష్ వివరించారు.

'నూటి మాటికి నా గొంతువట్టి విపరీతం పట్టి గొంతు తీవ్రంగా కొట్టినా కూడా శ్రీ ఘోష్ ఇంకపరి నంపారు.

శ్రీ ఘోష్ గురువారంనాడు జరిగిన పదవ ప్రమాదంలో దుర్మరణం చెందిన అప్పుడు పైనికాధికారులకు జులై రెండవ శేదీన కర్మ స్మశానంలో పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపినట్టు పూనా వార్త.

థిహారిజైలులో సంఘర్షణపై న్యాయ విచారణ

హోం మంత్రి శ్రీ చావన్ అంగీకారం

న్యూఢిల్లీ జులై 3— థిహారి జైలులో గత వారంలో జరిగిన అల్లరిపై జరిగిన న్యాయ విచారణ జరిపించాలని లోకసభ సభ్యులు చేసిన సూచనను హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు అంగీకరించారు.

ఒకే వ్యక్తి నిర్వహిస్తున్న ప్రస్తుతం జిల్లా మజిస్ట్రేట్, జైళ్ళ ఇన్స్పెక్టర్ జనరలు పదవులను వేరు చేయడానికి, కొంత మంది జైలు ఉద్యోగులను సస్పెండ్ చేయడానికి, మరికొందరిని బదిలీ చేయడానికి కూడా శ్రీ చావన్ అంగీకరించారు.

హోం మంత్రి శ్రీ చావన్ సమా

ఒంగోలు మునిసిపాలిటీ

ప్రకటన

1965 సం॥ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 81 వ సెక్షను యొక్క సబ్ సెక్షను (1) లోని క్లాజు (బి) ననుసరించి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జి. ఓ. యం. యస్. నెం. 770 టి ఎం.ఎ. తి. 18-12-67 తేది మరియు 27-7-67 తేది యం. యస్. నెం. 470 రులో జారీ అయిన రూల్సుకు లోబడి 1-10-72 తేది లగాయతు ప్రకటనలపై పన్ను విధించుటకుగాను 27-7-72 తేది నెం. 128 టి గల తీర్మానములో ఒంగోలు పురపాలక సంఘంవారు ఈ దిగువ నుదహరించిన కనిష్ట పన్నును 1-10-72 తేదీ నుండి విధించుటకు తీర్మానించిరి. ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజులలోగా వివరమైన సలహాలుగాని అభ్యంతరములుగాని వున్నయెడల శ్రీ కమిషనరు గారికి సంపవలయును. గడువు తరువాత చేరిన అక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూలు

వ. నెం.	వివరము	సంవత్సరానికి పన్ను
		రు.
1.	బిల్డింగు గోడలు, బోర్డింగులు, ప్రేమ బోర్డు స్ట్రక్చరు మున్నగు వాటిపై విద్యుత్ ప్రకాశములేని అడ్వర్టయిజుమెంటు :-	
	ఎ) 1-00 చ. మీటరు వరకుగల స్థలానికి	12-00
	బి) 1-00 చ. మీటరు నుండి 2.50 చ. మీ. వరకుగల స్థలానికి	18-00
	సి) అదనముగా వుండే ప్రతి 2-50 చ. మీ. వరకుగల స్థలానికి లేదా అందులోని భాగానికి	18-00
2.	ఎద్దులు, గుర్రాలు లేదా ఇతర జంతువులు లాగే బండ్లు మనుషులు లాగే బండ్లు లేదా సైకిలు లేదా ఇతర వాహనములు లేదా త్రామకాండపై వేసే విద్యుత్ ప్రకాశములేని అడ్వర్టయిజుమెంటు:-	
	ఎ) 5-00 చ. మీటర్లు వరకుగల స్థలానికి	60-00
	బి) అదనముగా యుండే ప్రతి 5-00 చ. మీ. స్థలానికి లేదా అంత కంటె తక్కువదానికి	60-00
3.	వాహనములపై విద్యుత్ ప్రకాశములో ఉండే అడ్వర్టయిజ్‌మెంటు బోర్డులు :-	
	ఎ) 5-00 చ.మీటర్ల వరకుగల స్థలానికి	120-00
	బి) అదనముగాయుండే ప్రతి 5-00 చ.మీటర్ల స్థలానికి లేదా అంత కంటే తక్కువదానికి	120-00
4.	కాండ్‌విచ్‌బోర్డు మెళ్లపై విద్యుత్ ప్రకాశములేని అడ్వర్టయిజ్‌మెంటు బోర్డులు :-	
	ఎ) విస్తీర్ణము 1-00చ.మీటరును మించని అడ్వర్టయిజుమెంటు బోర్డు	18-00
	బి) విస్తీర్ణములో 1-00 చ.మీటరును మించి మరియు 2-50చ.మీటరు గల ప్రతిబోర్డు	30-00
	సి) ప్రతి బోర్డుకు అదనముగాయుండే ప్రతి 1చ.మీటరు లేదా దానిలో కొంత భాగానికి	12-00
5.	కాండ్‌విచ్ బోర్డు మెళ్లపై వేసే విద్యుత్ ప్రకాశముగల అడ్వర్టయిజుమెంటు బోర్డు :-	
	ఎ) 1 చ. మీటరు మించని ప్రతిబోర్డుకు	24-00
	బి) 1 చ. మీటరు మించియు మరియు 2-50 చ. మీటరు గల ప్రతి బోర్డుకు.	36-00
	సి) అదనముగా ప్రతి 1 చ॥ మీటరు ప్రాంతానికి లేదా అందులో కొంత భాగానికి	24-00
6.	ల్యాండ్, బిల్డింగు గోడ లేక హోర్డింగు ప్రేమ పోస్టుస్ట్రక్చరులు మున్నగువాటిపై వేసే విద్యుత్ ప్రకాశముగల అడ్వర్టయిజుమెంటు:-	
	ఎ) 0-20 చ॥ మీటర్ల గల స్థలానికి	12-00
	బి) 0-20 చ॥ మీటర్లకు మించిన మరియు 0-50 చ॥ మీటర్లు గల స్థలానికి	30-00
	సి) 0-50 చ॥ మీటర్ల నుండి 2-50 చ॥ మీటర్ల వరకుగల స్థలానికి	36-00
	డి) అదనముగా యుండే 2-50 చ॥మీటర్లు లేదా అందులోని కొంత భాగానికి	36-00
7.	లాంతర్లు స్థంభములు లేదా అదే విధమైన పద్ధతిలో బహిరంగ ప్రదేశములలో తెరలపై ప్రదర్శించే అడ్వర్టయిజుమెంటు :-	
	ఎ) 0-50 చ. మీటర్లు గల స్థలానికి	48-00
	బి) 0-50 చ. మీటర్లకు మించిన మరియు 2-50 చ. మీటర్ల వరకు గల స్థలానికి	60-00
	సి) అదనముగాయుండే ప్రతి 2-00 చ. మీటర్లు లేదా అందులోని కొంత భాగానికి	60-00
7. బి.	సినిమా థియేటర్లలో ప్రదర్శించబడు స్లైడ్సు మరియు షార్ట్సుకు:-	
	ఎ) స్లైడ్సు (స్లైయిడ్ లేక కలదు) స్లైడు ఒక్కంటికి	36-00
	బి) షార్ట్సు (ట్రెయిలరు ఫిలిమ్సులో కలిపి) 150 మీటర్ల వరకు	96-00
	డిటో—150 నుండి 300 మీటర్ల వరకు	192-00
	డిటో—300 మీటర్లపైన ప్రతి 150 మీటర్లకు	192-00
8.	వీధులకు అడ్డముగా ప్రేలాడతీసే విద్యుత్ ప్రకాశము లేని అడ్వర్టయిజుమెంటు :-	
	ఎ) 1-00 చ.మీటరు వరకుగల స్థలానికి	12-00
	బి) 1-00 చ.మీటరు మించిన మరియు 2-50 చ.మీటరు వరకు గల స్థలానికి	18-00
	సి) అదనముగాయుండే ప్రతి 2-50 చ.మీటరు లేదా అందులోని కొంత భాగానికి	18-00
	సూచన : అయిదుము 8 కి పన్ను స్థలానికి అదనముగా ఉంటుంది. దానికి కమిషనరు నిర్ణయించిన స్కేలుకు అనుగుణంగా వసూలు చేయబడుతుంది.	
9.	హార్డింగులపై కాపీపుండి అడ్వర్టయిజుమెంటు పేరు లేదా అడ్రెసు అన్న ప్రకటనతో ప్రేలాడతీసిన విద్యుత్ ప్రకాశములేని అడ్వర్టయిజుమెంటు :-	
	ఎ) 1 చ. మీటరుగల స్థలానికి	6-00
	బి) 1 చ. మీటరుకు మించిన మరియు 2.50 చ. మీటరు వరకు గల స్థలానికి	10-00
	సి) అదనముగా యుండే ప్రతి 2.50 చ. మీటర్లు గల స్థలానికి అంతకంటె తక్కువ	10-00
10.	ప్రతి ఆక్షను, విక్రయానికి సహేతుకమైన వైజులో అడ్వర్టయిజుమెంటు గల రెండు బోర్డులను ఆక్షను జరిగే ఆవరణలో కాకుండా స్థానికముగా ప్రధానమైన స్థలములో ఒక బోర్డుకల రెండవదానికి ఒక మునిసిపల్ లాంతరు స్థంభానికి అమర్చడానికి అక్షనర్లకు పర్మిషను (మునిసిపల్ లాంతరు స్థంభముపై బోర్డును ప్రదర్శించడానికి ఆర్డెతో కలిపి)	144-00
11.	ప్రదర్శనకు ప్రింటెడ్ అడ్వర్టయిజుమెంటు మున్నగునవి :-	
	ఎ) 90.66 సెం. మీ × 91.44 సెం. మీ (మొదటి వంద)	48-00
	తరువాత వందకు	24-00
	ప్రతి అదనపు వందకు	18-00
	బి) పెద్దసైజు అడ్వర్టయిజుమెంటులకు అందుకు తగిన విధముగా హెచ్చింపబడిన రేట్లు వసూలు చేయడం జరుగుతుంది.	

(సం) జి. ఎ. విల్సన్, బి. ఎ.,
కమీషనరు.

తన 'వీటో' చర్యకు చైనా సమర్థన

సమితి తీర్మానాలు అమలు జరపకుండా ఇండియా, బంగ్లాలను రష్యా ప్రోత్సహించినదట

పీకింగ్, ఆగస్టు 29— బంగ్లాదేశ్ సమస్యకు సంబంధించి సమితి చేసిన ముఖ్యమైన తీర్మానాలు అమలుజరుగకుండానే, సమితిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇవ్వడానికి వెంటనే అంగీకరించాలని భద్రతా సంఘాన్ని ఒత్తిడి చేయడానికి రష్యా, ఇండియాలు "కుమ్మక్కు" అయినాయని చైనా ఆరోపించింది.

సమితిలో సభ్యత్వానికై బంగ్లాదేశ్ పెట్టుకున్న దరఖాస్తును వీటోచేస్తూ చైనా ప్రయోగించిన 'వీటో'ను సమర్థించుకుంటూ అధికార పత్రిక "పీపుల్స్ డైలీ" చాల కఠినమైన భాషలో నిన్న సంపాదకీయం వ్రాసింది.

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య గత డిసెంబర్‌లో సాగిన యుద్ధంలో పాల్గొన్న పక్షాలు తమ తమ భూభాగాలకు వేసినట్టు ఉపసంహరించి, జినీవా సభ నిర్ణయించిన సంప్రదాయాలను పాటించాలని, యుద్ధ వైదీలను విడుదలచేయాలని సమితి జనరల్ అసెంబ్లీ, భద్రతాసంఘం తీర్మానాలు నిర్దేశించి వున్నాయని ఆ పత్రిక ఉదహరించింది.

కాని, ఈ తీర్మానాలను అమలుజరపకుండా ఇండియా, బంగ్లాదేశ్‌లను ప్రోత్సహిస్తూ సోవియెట్ ప్రభుత్వం తెరవెనుక నాటకమాడుతూ వచ్చినదని "పీపుల్స్ డైలీ" విమర్శించింది.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:- "నిజానికి ఇండియా ఇప్పటికీ తన సేనలను ఉపసంహరించుకోలేదు. పైగా 90 వేలమంది పాకిస్తానీ యుద్ధ వైదీలను, పౌరులను, పాకిస్తాన్‌ను బేదరించేందుకే నిర్బంధంలో అట్టిపెట్టుకున్నది.

"ఇక బంగ్లాదేశ్ అధికారులు కూడా యుద్ధ వైదీల విడుదలకు అంగీకరించలేదు. బంగ్లాదేశ్‌ను ఈ పరిస్థితులలో సమితిలో ప్రవేశపెట్టాలన్న రష్యా పట్టుదల కేవలం "దుర్బుద్ధితో కూడిన చర్య" అని ఆ పత్రిక విమర్శించింది. ఈ చర్యద్వారా "మరింత గందరగోళం సృష్టించి, నిప్పుల మధ్య వప్పులు ఏరుకొనేందుకు" రష్యా ప్రయత్నించింది. ఆ విధంగా దక్షిణ ఆసియా ఉపఖండంలోను, హిందూ మహా సముద్ర ప్రాంతంలోను తన ప్రభావాన్ని విస్తృతం చేసుకోడానికి అది ఉద్దేశించినదని ఆ పత్రిక ఆరోపించింది.

"ఇందువల్లనే, సమితి, భద్రతాసంఘం చేసిన సహేతుకమైన తీర్మానాలు ఆదరణలో అమలుజరిగేవరకు, సమాన పాయాలో సమస్య పరిష్కారం అయ్యేవరకు సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం దరఖాస్తు పరిశీలనను శాశ్వతంగా వాయిదా వేయాలనిభద్రతా సంఘంలో చైనా ప్రవేశపెట్టిన మూడు యిదా తీర్మానం హేతుబద్ధమూ, న్యాయమైన"దనీ ఆ పత్రిక వర్ణించింది.

టూరిస్టు భవనానికి శంకుస్థాపన

భాజీపేటలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సరోజినీ మహిషిచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, ఆగస్టు 30— కేంద్ర టూరిజం శాఖ సహాయమంత్రి డాక్టరు సరోజినీ మహిషి నిన్న సాయంత్రం భాజీపేటలో ఒక టూరిస్టు భవనానికి శంకుస్థాపనచేస్తూ కేంద్ర ప్రభుత్వం టూరిజాన్ని ప్రోత్సహించే వుద్దేశంలో వున్నదన్నారు.

టూరిజానికి సంబంధించిన విషయాల గురించి ప్రజలకు తగు శిక్షణా సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సంకల్పించిందని ప్రజలకు టూరిజం విషయాలను బోధించే ఒక శిక్షణా సంస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో నున్నదని ఆమె చెప్పారు.

టూరిజం ఒక పెద్ద పరిశ్రమఅని దానిలో సాంస్కృతిక విషయాలు వన్యమృగాలు, బీచ్ టూరిజం, టూరిజం అంతర్భాగాలై వున్నాయని కేంద్ర సహాయ మంత్రిణి డాక్టర్ సరోజిని మహిషి పేర్కొంటూ వీటి వల్ల దేశానికి అధిక ఆదాయం సమకూరడానికి అవకాశం వున్నదన్నారు.

విదేశీ యాత్రికులకోసం ఢిల్లీ, కలకత్తా, బొంబాయి పట్టణాలు, ప్రాంతాలలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమాన స్థావరాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. దేశాన్ని సందర్శించే విదేశీ యాత్రికుల సంఖ్య పెరుగుతున్నట్టు కేంద్ర సహాయ మంత్రిణి శ్రీమతి సరోజినీమహిషి చెప్పారు. విదేశీ యాత్రికులకు కల్పించే సౌకర్యాల గురించి ఆమె వివరించారు.

తొలుత రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, టూరిజం శాఖల డైరెక్టర్ శ్రీ షి. వామన్‌రావు ముఖ్యఅతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు. సభకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి డాక్టర్ దేవానందరావు ప్రసంగించారు.

నంద్యాలలో సహకార చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు ఏర్పాట్లు

నంద్యాల, ఆగస్టు 30— నంద్యాలలో సహకార పద్ధతులపై షుగర్ ఫ్యాక్టరీ నిర్మించడానికి అందుబాటులో వున్న అవకాశాలు వనరుల గురించి కర్నూలు జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ శ్రీ సూర్యనారాయణమూర్తి నిన్న ఇక్కడ జరిగిన సభలో వివరించారు. షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి కర్నూలు-కడప కాలువ ప్రాంతంలో ఎన్నో అవకాశాలు వున్నాయని ఆయన చెప్పారు.

నంద్యాల పరిసరాలలో పండే కొన్ని గ్రామాలను చెరకు పండే ప్రాంతంగా పరిగణించడం జరుగుతుందని జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ తెలిపారు. చెరకు పండించే పొలాలకు ఎకరానికి 15 వందల రూపాయల ఆదాయం వుంటుందని అన్నారు. చెరకు పండించే ప్రాంతానికి అక్కడి రైతులకు కలుగచేసే సౌకర్యాల గురించి వివరించారు.

నంద్యాలలో షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి రాయలసీమ బోర్డు లక్ష రూపాయలు ఇచ్చేటట్టు చూస్తానని బోర్డు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య హామీ ఇచ్చారు.

నంద్యాల ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తున్నందుకు స్థానిక అర్.డి.వో. శ్రీ కె. వెంకటేశ్వర్లు హర్షం ప్రకటించారు. సభలో కలెక్టర్ ఇన్‌చార్జి శ్రీ ఎన్. గోపాలరావు మాట్లాడుతూ, ఈ ఫ్యాక్టరీ వల్ల నిరుద్యోగ సమస్యకు కొంతవరకు పరిష్కరించడానికి వీలుకలుగుతుందని అన్నారు.

డివిజనల్ కోపరేటివ్ రిజిస్ట్రార్ శ్రీ బి. శ్రీరామమూర్తి, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ జి. రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ సుబ్బసింగ్ ప్రసంగించారు.

నంద్యాలలో సహకార పద్ధతులలోషుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే నిధులను రైతులవద్దనుంచి వాటాం రూపంలో సేకరించడానికి ఈ కింది వారితో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటైనది. శ్రీ ఎర్రబోలు సుబ్బారెడ్డి కమిటీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. శ్రీ ఇ. పి. కొండారెడ్డి వందన సమర్పణ చేశారు. సమావేశానికి 50 గ్రామాలకు చెందిన రైతులు హాజరయ్యారు.

పాక్ విమానాల ప్రయాణాలపై నిషేధం

అంతర్జాతీయ సంస్థలో ఇండియా సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 29— పాకిస్తాన్ విమానాలు భారత భూభాగంపైగా ప్రయాణించడాన్ని నిస్సెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారతదేశం మాంట్రియల్‌లోని అంతర్జాతీయ పౌరవిమాన సంస్థ కౌన్సిల్ ఎదుట పాకిస్తాన్ వాదానికి వ్యతిరేకంగా ఒక పత్రం దాఖలు చేసింది.

విమానాల రాకపోకలపై భారతదేశం నిషేధపు టుత్తర్వులు జారీచేసిన విషయంపై పాకిస్తాన్ చేసిన ఫిర్యాదుగురించి విచారణ జరపడానికి అంతర్జాతీయ న్యాయస్థానం ఆగస్టు 19 వ తేదీన నిర్ణయించినందువల్ల భారతదేశం తన వైఖరిని వివరిస్తూ ఈ పత్రాన్ని దాఖలు చేసింది.

1971 ఫిబ్రవరి రెండవ తేదీన ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాన్ని బలవంతంగా దారి మళ్ళించి, లాహోర్‌లో దగ్ధం చేసినందువల్ల భారతదేశం, తన భూభాగంపైనుంచి పాకిస్తానీ విమానాలు ప్రయాణించడాన్ని నిషేధించింది.

అంతర్జాతీయ న్యాయస్థానంనిర్ణయం తెలిసిన తరువాత, నిర్ణయించిన వది రోజులగడువులో ఈ ప్రతివాద పత్రాన్ని దాఖలు చేయడం జరిగింది.

ఉభయపక్షాల సంప్రతింపులద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకునే అవకాశం సిమ్లా ఒప్పందం కల్పించినప్పటికి పాకిస్తాన్ తన ఫిర్యాదును ఉపసంహరించుకొన లేదు.

శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి మరణం

సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్, ఆగస్టు 29—సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి నేటి సాయంత్రం ఇక్కడ గుండె పోటు వచ్చి ఉస్మానియా ఆస్పత్రిలో చని పోయారు.

ఆయన వయస్సు 64 సంవత్సరాలు.

ఒక కేసు విచారణ పందర్భంగా ఆయన గత ఆదివారంనాడు ఇక్కడకు వచ్చారు.

నిన్న హైకోర్టులో ఆ కేసులో వాదిస్తూ పుండగా హఠాత్తుగా జబ్బుచేసింది. తరువాత ఆయనను ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఆయనకు భార్య, ఒక కుమారుడు వున్నారు. కుమారుడు బొంబాయిలో న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

శ్రీ డాంగే సంతాపం

న్యూఢిల్లీ, ఆగస్టు 29—శ్రీ చారి మృతి వల్ల ప్రజాస్వామ్య ఉద్యమానికి తీవ్ర నష్టమని కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే తమ సంతాపప్రకటనలో తెలియ జేశారు.

కాంగ్రెసు కార్యకర్తగా శ్రీ చారి పెక్కుసార్లు జైలుకు వెళ్ళారు. తరువాత కమ్యూనిస్టు పార్టీలో చేరారు.

కొత్తమందు వాడిన 14 మంది పిల్లల మృతి

డాక్టర్లకు, వైద్య సంస్థలకు అధికారుల హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 29— దెంపరేవరసు తగ్గించడానికి స్థానిక మందుల ఉత్పత్తి సంస్థ తయారుచేసిన ఒక కొత్త మందును తీసుకున్న తరువాత కడచిన కొద్ది వారాల కాలంలో మద్రాసు నగరంలో పద్నాలుగు మంది పిల్లలు మరణించారు.

ఈ కొత్త మందు వల్ల కల్గిన వికటిత పరిణామాలకు చికిత్స నిమిత్తం వీరిలో 13 మందిని ఆస్పత్రిలో చేర్చారు. అయితే, తరువాత వారు మరణించారు.

ఈ కొత్త మందు వాడకం వల్ల ఇంకా ఎక్కువమంది చనిపోయే ప్రమాదం వుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

'సిరప్' రూపంలోవున్న ఈ మందు కాంప్లియన్సు పరీక్ష నిమిత్తం కింగ్ ఇన్‌స్టిట్యూట్‌కుపంపారు. ఈమందు'డయాథెలిన్' అనే విషపూరితమైన పదార్థం కల్గివున్నట్టు ఆ పరీక్షలో తేలింది.

"అమారిలా" (మూత్ర సంబంధమైన వ్యాధిని కలిగి వున్నందుకు 13 మంది పిల్లలు ఆస్పత్రిలో చేర్చారు. స్థానిక మందుల ఉత్పత్తి సంస్థ తయారుచేసిన ఒక కొత్త రకం మందును వీరు సేవించిన తరువాతే వీరిలో 'రియాక్షన్' వచ్చింది. డాక్టర్లు ఎన్ని రకాలుగా చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. ఆ పదుముగ్గురు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. మరొక పిల్లవాడు ఒక ప్రైవేటు నర్సింగ్‌హోంలో ఇదే కారణంపై మరణించాడు.

ఈ లోగా డ్రగ్స్ కంట్రోలర్ ఒక ప్రకటన చేస్తూ, ఈ మందును పరీక్ష నిమిత్తం పంపడం జరిగింది. పరీక్ష ఫలితాలు తెలిసేవరకు, ఈ మందును వాడరాదని, మెడికల్ ఆఫీసర్లకు, వైద్య సంస్థలకు, ప్రైవేటు డాక్టర్లకు, కెమిస్టులకు, ప్రజలకు హెచ్చరిక చేశారు.

దుకాణాలనుంచి, డాక్టర్లనుంచి ఈ మందును స్వాధీనం చేసుకోవలసినదని డ్రగ్ కంట్రోలర్ జిల్లా అధికారులను కోరారు.

1937 లో ఒకసారి "డయాథిలైన్ గ్లైకోల్"ను ప్రమాదకరమైన సిరప్‌లో కలపడంవల్ల ఆ సిరప్ సేవించిన 107 మంది అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మరణించారని ఆరోగ్య సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి. బాలగోపరాజు చెప్పారు.

లోకసభచే అనుబంధ పద్దులు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 29— హజీ రాజాలకు పరిహారం చెల్లింపు నిమిత్తం 10 కోట్ల 70 లక్షల రూపాయలతో సహా 48 కోట్ల 99 లక్షల రూపాయల మేరకు నేడు లోకసభ అనుబంధ పద్దులను ఆమోదించింది.

హజీ రాజాలకు పరిహారం చెల్లింపు విషయాన్ని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ సమర్థించారు.

రాజధరణాలు రద్దు చేసినందువల్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వారు పడ్డపోయేందుకు ఏదో కొంత చెల్లించాలనే అంశం వున్నదని. దానికి ప్రభుత్వం కట్టుబడి వుందని శ్రీ గణేష్ చెప్పారు.

డాక్టర్ కె. ఎల్. రావు

న్యూయార్క్, ఆగస్టు 30—నదీజలాల వినియోగంపై 1976లో సమితి ఆధ్వర్యంలో జరగబోవు సమావేశంలో చర్చ నీయాంశాలను రూపొందించడానికి ఇక్కడ జరుగుతున్న వివిధ దేశాల సమావేశానికి అధ్యక్షుడుగా భారత ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఎన్నికైనారు.

ఈ సమావేశానికి అమెరికా, రష్యా, ఇండియా, ఈజిప్టు, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా లతోపాటు 15 దేశాలు హాజరైనాయి.

నంబూరు వద్ద నూతన విశ్వవిద్యాలయం

ప్రజల విరాళాలతో ప్రారంభించడం సాధ్యపడగలదని గుంటూరులో శ్రీ బుల్లయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, ఆగస్టు 29—

కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు ముందుకువచ్చి 30 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చినపక్షంలో నంబూరువద్ద కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో ఒక కొత్త విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం జరుగగలదని ఆంధ్ర యూనివర్శిటీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బుల్లయ్య నిన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక జె. కె. సి. కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీబుల్లయ్య అనంతపురం, వరంగల్‌లవద్ద పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తిఅయిందని, నంబూరువద్ద పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్ర భవనాలను నిర్మించవలసిన అగత్యం ఎంతైనా వుందని చెప్పారు.

1965 లో ఈ కేంద్రాన్ని 45 లక్షల రూపాయల వ్యయంతో స్థాపించారు.

నంబూరువద్ద విశ్వవిద్యాలయ స్థాపనకు ఉదారంగా విరాళాలు ఇచ్చి తోడ్పడవలసినదని శ్రీ బుల్లయ్య పౌరులకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి కూడా ఈ విశ్వవిద్యాలయం విషయంలో ఎంతో సానుభూతితో వున్నారని, గుంటూరు జిల్లా ప్రజలు కనీసం 30 లక్షల రూపాయలైనా విరాళంగా ఇవ్వాలని, నిధుల సేకరణకు కృష్ణా, గుంటూరు జిల్లాలలో కమిటీలు ఏర్పాటుకాగలవని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మునిసిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ తరఫున 25 వేల రూపాయలు విరాళం ప్రకటించారు.

డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు 15 వేల రూపాయలు విరాళాన్ని ప్రకటిస్తూ, రసీదులంతా ముందుకువచ్చి ఉదారంగా విరాళాలిచ్చి విశ్వవిద్యాలయ స్థాపనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. ఎస్. దాస్ అయిదు వేల రూపాయలు విరాళం ప్రకటించారు.

తొలుత శ్రీ కె. నరాశివరావు స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ కె. రోశయ్య వందనసమర్పణ చేశారు.

రాజ్యసభ సభ్యునికి సభాధ్యక్షుని మందలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 29— బీహార్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు శ్రీ నీలాంబెసింగ్ రాజకీయ ప్రదర్శనలు జరపడానికి గత రాత్రి పార్లమెంటు భవనంలో ఉండడానికి ప్రయత్నించినందుకు సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పాఠక్ నేడు మందలించాడు.

లోకసభకు చెందిన ఒక సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు, శ్రీ నీలాంబెసింగ్ నిన్న పార్లమెంటు ఆవరణలోపుండి, రాత్రికి రాజకీయ ప్రదర్శనలు జరపాలనుకొన్నారని, ఆవరణనుంచి వెళ్ళడానికి అలవున నిరాకరించినప్పుడు తమ ఉత్తరువులద్వారా వెళ్ళేటట్టు చేశామని శ్రీ పాఠక్ రాజ్యసభలో చెప్పాడు.

రాత్రివేళలో పార్లమెంటు భవనంలో గాని, ఆవరణలోగాని పుండే హక్కు ఎవరికీ లేదని అధ్యక్షుడు చెప్పాడు.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీస్ — హైద్రాబాద్ (ఆం.ప్ర.)

దిగువ తెలియపర్చబడిన పనికి సీలుచేసిన టెండర్లు సి.పి.డబ్ల్యు.డి. / ఎం.ఇ ఎస్. / స్టేట్ పి.డబ్ల్యు.డి. / రైల్వేల యొక్క అప్రూవుడ్ క్లాస్ కంట్రాక్టర్ల నుంచి కోరబడుచున్నవి.

పనియొక్క పేరు	పనియొక్క ప్రదేశము	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రూపాయలలో	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పనిపూర్తి చేయు కాలము
మిర్యాలగూడెంలోని మోకరన్ రైస్‌మిల్‌వద్ద క్రాస్ ప్రోగ్రాం క్రింద 5000 M.T. కెపాసిటీ గోడౌన్‌లో ఎలక్ట్రికల్ ఇనస్టలేషన్ ఏర్పాటు.	మిర్యాలగూడ (నల్గొండ జిల్లా)	9587/-	239/-	రెండు నెలలు

దరఖాస్తు తీసుకొనుటకు ఆఖరుతేది : 4-9-1972. టెండరు డాక్యుమెంటు మరియు పూర్తి వివరములకు రూ 15/- లు (వాపసు చెల్లబడును) చెల్లించి సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, 10-2-2 ఎ. సి. గార్డ్స్ హైదరాబాద్-4 వారి నుండి 4-9-72 తేదీ నుండి 11-9-72 తేదీవరకు ఉదయం గం. 10 ల నుంచి సాయంత్రం గం. 5 ల వరకు పొందవచ్చును.

పైన కాలం 4లో తెలియపర్చిన ఎర్నెస్టుమనీ, సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిచే ఆమోదం చేయబడిన ఏ బ్యాంక్ నుండి అయినా డిమాండ్ డ్రాఫ్ట్ (డిపాజిట్ ఎట్ కాల్ కింద రిజర్వు బ్యాంకు వద్ద) ప్రతి టెండరు లోనూ జతపరచవలయును.

నీలువేసిన కవర్లలోని టెండర్లు సీనియర్ రీజినల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్-4 వారికి 13-9-1972 రోజు మధ్యాహ్నం గం 3-00ల లోగా చేరాలి. మరియు అదేరోజు మధ్యాహ్నం గం 3-30 లకు టెండర్లు తెరవబడును.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా విరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రిజర్వు చేసుకొని యున్నారు.

కంట్రాక్టర్లు తమ అప్రూవ్‌డ్ సర్టిఫికేట్ మరియు అప్రూవ్‌డ్ కెపాసిటీ యొక్క రిజిస్ట్రేషన్ దాఖలు చేయాలి.

గుంటూరు మునిసిపాలిటీ, గుంటూరు

ఇంజనీరింగ్ సెక్షన్

Rc. Advt. No. 11/72-73-C7 Dt. 28-3-72

E. T. No. 8/72-73 dated 3-8-72

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను మునిసిపల్ ఇంజనీర్, గుంటూరు వారిచే ఆమోదం నిర్ణీత ఫారములో గల సీలువేసిన టెండర్లు 16-9-72 తేదీ మధ్యాహ్నం గం. 3-15ల వరకు కోరబడుచున్నవి. ప్రతి పనికి ముందుగా తెలియపరచబడిన టెండరు డాక్యుమెంట్ల విలువ 14-9-72 తేదీ మధ్యాహ్నం గం. 12-00ల వరకు చెల్లించి మునిసిపల్ ఇంజనీర్, గుంటూరు వారి నుండి 15-9-72 తేదీ మధ్యాహ్నం గం 1-00 వరకు పొందవచ్చును.

ప్రతిపనికి ఎదురుగా తెలియపర్చబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ 16-9-72 తేదీ మధ్యాహ్నం గం 3-00ల లోగా మునిసిపల్ ట్రెజరీలో చెల్లించాలి లేదా కమిషనర్, గుంటూరు మునిసిపాలిటీ, గుంటూరువారిచే స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఏ బ్రాంచి లోనైనా క్రాస్ చేయబడిన డిమాండ్ డ్రాఫ్టు 16-9-72 తేదీ మధ్యాహ్న

'గంజి కేంద్రాలు, చౌకడిపోలు, పశుగ్రాసం, పనుల కల్పన'

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల అభ్యర్థనలు, ఆక్రందనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం. ఆగస్టు 30— దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం 3.26 కోట్ల రూపాయల మొత్తాన్ని విడుదల చేసిందనీ, దానిలో శ్రీకాకుళం జిల్లాకు రావలసిన వాటా మొత్తం త్వరలోనే అందుతుందని రాష్ట్ర హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఇక్కడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా అధికారుల, అనధికారుల సమావేశంలో వెల్లడించారు.

జిల్లాలో దుర్భిక్షానికి లోనైన ప్రాంతాలలో కరవు పనులకు సంబంధించిన కార్యక్రమాలను త్వరగా ప్రారంభించవలసిందని ఆయన జిల్లా అధికారులను కోరారు. ఆహార ధాన్యాలకు సంబంధించిన కార్యకలాపాలు సరిగా జరిగేటట్టు చూడాలని అనధికారులకు విజ్ఞప్తిచేశారు.

కావలసిన ధాన్యం నిల్వలను సమకూర్చడానికి ప్రభుత్వంతగు చర్యలు తీసుకొంటుందని రాష్ట్ర హోం మంత్రి చెప్పారు. ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలనుబట్టి చౌకడిపోలు ప్రారంభించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

భూమిశిస్తు వసూళ్ళ గురించి ప్రస్తావిస్తూ శిస్తు చెల్లించే స్తోమతవున్న వారివద్ద నుంచి మాత్రం శిస్తులను వసూలుచేయడం జరుగుతుందని, శిస్తులు చెల్లించే శక్తిలేని వారి వద్ద నుంచి శిస్తులు మొదలైన వాటిని వసూలుచేసే కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరుగుతుందని అన్నారు.

ఎరువులను చౌకదరే ఉపయోగించే రైతులకు బారి అవసరాలకేకాక ఎరువులను వంపిణీ చేయాలని మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు అధికారులను కోరారు.

దుర్భిక్ష ప్రాంతాలలోని ప్రజలు ప్రభుత్వం తమను అండదండగా నిలిచి పుంటుందన్న విశ్వాసం పెంపొందడానికి, అధికారులు, అనధికారులు కలిసి కట్టుగా కృషి చేయాలని ఆయన సూచించారు.

శాసనసభ్యులు శ్రీయుతులు పి. అప్పల నాయుడు, కె. నరసయ్య, ఎస్. లోకనాథం, శ్రీమతి బి. సరోజనమ్మ, పి. శ్రీరామమూర్తి పంచాయతీ సమితుల అధ్యక్షులు శ్రీయుతులు కీర్తి చంద్రదేవ్, వి. కోదేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు శ్రీయుతులు పి. జగన్నాథం, పి. ఎస్. శాస్త్రి పి. సుబ్బారావు శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాల దుర్భిక్ష పరిస్థితి గురించి రాష్ట్ర హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడుకు వివరించారు. జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి వారు కొన్ని సూచనలను చేశారు.

రాష్ట్ర హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ఈ సమావేశంలో పాల్గొనడానికి ముందు బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, పాలకొండతాలూకాలలో పర్యటించి, అయా ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు.

గోకవరం ఫిర్కాలో మంచినీటికి కటకట

శాసనసభ్యుడు శ్రీ రామచంద్రరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఆగస్టు 30— గోకవరం, బురుగుపూడి ఫిర్కాలలోగల గ్రామాలలో ప్రజలు మంచినీటికి కరవు అనుభవిస్తున్నారని, రఘుదేవపురం ఫిర్కా గ్రామాలలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆ ప్రాంతంలో పర్యటించిన శాసనసభ్యుడు శ్రీ కె. రామచంద్రరావు ఇటీవల ఇక్కడ ప్రకటించారు.

చాల గ్రామాలలో రైతు కూలీలకు పూట రెండిపూటా లభించడంలేదని, నాలు కిలోల బియ్యం 6 రూపాయల 40 పైసలకు అమ్ముతున్నారని అన్నారు.

జూన్, జులై నెలలలో అసాధారణమైన వరదలు రావడంతో కాలవలలో ఇసుక పెట్టి చేసినవని, గోకవరం, బురుగుపూడి ఫిర్కాలలోని చెరువులకు గండ్లుపడినాయని, దాగుచేయుచేటి ఒక చెరువుకూడా పనికిరాదని అన్నారు.

రాచపరం పంపింగ్ స్కీములు, బురుగు కాల్వ రిజర్వాయర్ స్కీములను పూర్తిచేసి నట్లయితే దుర్భిక్షం శాశ్వతంగా తొలగిపోగలదని అన్నారు.

దేవానందరావు సూచన

నల్లగొండ, ఆగస్టు 30— నల్లగొండజిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో ప్రారంభించిన సహాయ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికపై నిర్వహించాలని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి డాక్టర్ పి. హెచ్. దేవానందరావు ఈ నెల 24 ఇక్కడ జరిగిన జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశంలో జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశంలో మంత్రి డాక్టరు దేవానందరావు ప్రసంగిస్తూ, కరవు పరిస్థితిని మెరుగుపర్చడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందన్నారు. ట్రాక్టు హార్వెస్టర్ వ్యాపారంచేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలుతీసుకొంటుందని ఆయన వర్తమానం పంపించారు. వ్యాధులు వ్యాపించకుండా డాగదూక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

తర్వాత రెవిన్యూమంత్రి రెండవ సభ్యుడు శ్రీ ఇక్బాల్ చంద్ మాట్లాడుతూ, దుర్భిక్ష పరిస్థితిని శాశ్వతంగా తొలగించడానికి ప్రభుత్వం ఒక దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. నల్గొండ జిల్లాలోని దుర్భిక్షప్రాంతాలలో సహాయకార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లాకు ప్రభుత్వం ఇంతవరకు 18 లక్షల రూపాయలను కేటాయించినట్లు ఆయన చెప్పారు. ఈ జిల్లాలోని అన్ని గ్రామాలలోను కరవు పనులు ప్రారంభించడం జరుగుతుందని శ్రీ ఇక్బాల్‌చంద్ అధికారులకు సూచించారు.

మునిసిపల్ ప్రాంతాలలో కూడా కరవు పనులు ప్రారంభించడానికి అయా మునిసిపాలిటీలకు కూడా ప్రభుత్వం నిధులను పంపుతూ చేస్తుందని ఆయన చెప్పారు.

ఈతిదారలచల్ల పేద ప్రజలు బాధలకు లోనుకాకుండా వుండడానికి సహాయ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికపై నిర్వహించాలని రెవిన్యూబోర్డు రెండవ సభ్యుడు శ్రీ ఇక్బాల్‌చంద్ అధికారులకు సూచించారు.

నల్గొండ కలెక్టర్ శ్రీ ఎల్. సుబ్బయ్య మాట్లాడుతూ, జిల్లాలో పెద్ద యెత్తున ఆహార ధాన్యాలు సరఫరా అయ్యేటట్టు చూడాలని మంత్రిని కోరారు. ఈ జిల్లాలో ఇప్పుడు మూడు రిగ్‌లు పనిచేస్తున్నాయని, మరో మూడు రిగ్‌లను పంపవలసిందని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆయనచెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ జితేంద్రరెడ్డి, శ్రీ ఉప్పల రంగారెడ్డి, మిర్యాలగూడా సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ పుల్లారెడ్డి, శ్రీయుతులు పర్వతరెడ్డి, సి. వెంకటరెడ్డి, సిద్దుల రాములు (ఎం.ఎల్.ఎ.), రామశర్మ (ఎం.ఎల్.ఎ.), శంకర్రావు (మాజీ శాసనసభలో సభ్యుడు), రాజరత్న (నల్లగొండ మునిసిపల్ చైర్మన్), వి. నరసింహారెడ్డి (సూర్యాపేట మునిసిపల్ చైర్మన్), ఓంకారం (హుజూర్‌నగర్ సమితి అధ్యక్షుడు) పి. హనుమంతరావు (భువనగిరి మునిసిపల్ చైర్మన్) మాట్లాడారు.

మంత్రి డాక్టర్ దేవానందరావు ఇక్కడ జిల్లా పరిషత్తు సమావేశంలో పాల్గొనడానికి ముందు ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించి ఆయా ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు.

చదరంగం పోటీలలో 20 వ గేమ్ వాయిదా

రిక్‌జావిక్, ఆగస్టు 30— ప్రపంచ చదరంగం పోటీలలో 20 వ గేమ్ వాయిదా పడింది. 41 వ ఎత్తు అయిన తరువాత స్పాస్కీ ఎత్తును సీల్ చేశాడు.

స్పాస్కీ చేసిన ఒక పొరపాటువల్ల ఆట స్థితి మారిపోయింది. లేకపోతే స్పాస్కీ ఆటను గెలవిస్తుందనే నిపుణులు వ్యాఖ్యానించారు.

11—8 పాయింట్సు అధిక్యతతో వున్న ఫిషర్ ఛాంపియన్‌షిప్ సాధించడానికి ఇంకా 1.5 పాయింట్సు మాత్రమే సంపాదించవలసి వున్నది. ఇంకా అయిదు గేమ్‌లలో స్పాస్కీ నాలుగు పాయింట్సు సంపాదించవలసి వుంది.

20 వ గేమ్ డ్రా అయి అదనాలే వున్నాయని బోర్డును పరిశీలించిన గ్రాండ్ మాస్టర్స్ చెప్పారు. అయితే, స్పాస్కీ విజయావకాశాలు స్వల్పంగా లేకపోలేదని వీరు అంటున్నారు.

ఫిషర్ ఛాంపియన్‌షిప్ గెలుచుకుంటే స్పాస్కీకి ఒక సంవత్సరంలోపలే తిరిగి పోటీకి అవకాశాలివ్వగలరని తాను విశ్వసిస్తున్నట్టు అంతర్జాతీయ చదరంగం సమాఖ్య అధ్యక్షుడు హూర్స్‌యూలి చెప్పారు.

ఛాంపియన్‌షిప్ నిలుపుకోవడం కోసం మూడు సంవత్సరాలకు ఒకసారి బదులు ప్రతి సంవత్సరం పోటీచేయడానికి తాను సిద్ధమేనని ఫిషర్ చెప్పాడు. అయితే, స్పాస్కీలో తిరిగి పోటీచేసే విషయం ఫిషర్ ఏమీ చెప్పలేదని ఆయన అనువదకులు అన్నారు.

నిన్నటి ఆటలో స్పాస్కీ రెండు గంటల 35 నిమిషాలు అవగా, ఫిషర్ రెండు గంటల 22 నిమిషాలు అడాడు.

ఫిషర్ తెల్లపావులతో ఆడాడు.

ఆటను ఫిషర్ నాలుగు నిమిషాలు ఆలస్యంగా రాగా, స్పాస్కీ ఏడు నిమిషాలు ఆలస్యం చేశాడు.

మూఢత్వానికి పరాకాష్ఠ

బరోడా, ఆగస్టు 30— రాయితీతనను రక్షిస్తుందన్న విశ్వాసంతో ఒక కాలేజి విద్యార్థి ఇక్కడి ఇంట ప్రవర్తన కాలో పులితో పోరాడానికి దిగి మరణించిన విషాదాంతం తెలియవచ్చింది.

విద్యార్థి 24 అడుగుల ఎత్తున వున్న రక్షణకూలుడు ఎక్కి సింహాల దోడులో దిగాడు.

అర్థనగ్నమైన పులి, ఆడ సింహం మీదకు ఇతనిని గమనించలేదు.

ఆ అపెండెంటు ప్రదేశంలోనున్న దినపుండా విద్యార్థి పులిని రెచ్చగొట్టాడు. దాని చేతిలో అతడు మరణించాడు.

"అనవసరపు మర్యాద" ఈ పోరాటంలో సింహం జోక్యం చేసుకోలేదు.

మద్రాస్-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ నిలిపివేత

బొంబాయి, ఆగస్టు 30— రైలు మార్గానికి గండ్లుపడిన పలితంగా మద్రాస్-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌ను భోపాల్‌వద్ద నిలిపివేశారు.

ఢిల్లీ నుంచి జనతా ఎక్స్‌ప్రెస్ బయలుదేరవలసి రైల్వే ప్రయాణికులు వెల్లడించారు.

ఒలింపిక్స్‌లో భారతీయ వస్తాదుల విజయాలు

ఈత పోటీలలో అమెరికాకు ఎక్కువ పతకాలు

మ్యూనిక్, ఆగస్టు 30 — ఒలింపిక్ ఫ్రీస్టైల్ కుస్తీ పోటీలలో ఢిల్లీ కాలేజి విద్యార్థులు సుదేష్‌కుమార్, ప్రదుమాన్ యాదవ్ మూడు విజయాలు సాధించి ఇండియా పతకం సంపాదించే అవకాశాలను అధికం చేశారు.

మరొక భారతీయ యువకుడు, అంతర్జాతీయ పోటీలలో మొట్టమొదటిసారిగాపాల్గొంటున్న అనితా పంచల్ ఫ్రీవెయిట్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 12వ స్థానం సంపాదించాడు. ఇతడు ఈ పోటీలలో తాను లోగడ చూపిన ప్రతిభను అధిగమించాడు. 297.5 కె. జి. ల బరువు ఎత్తగలిగాడు.

మిగిలిన అయిదుగురు సమాచరులు పోటీలలో పంచి తప్పించుకుడిన తరువాత సుదేష్ కుమార్ చెక్కోస్లోవేకియా చెందిన ప్లాటెంబో పాల్పిన్‌కోను ఏడు నిమిషాల ఏడు సెకండ్లలో ఓడించాడు.

బాంబే చెయిన్ కుస్తీ పోటీలలో ప్రదుమాన్ ఆస్ట్రేలియాకు చెందిన ఫిలాడెల్ఫియాపై అరు నిమిషాల 31 సెకండ్లలో విజయం పొందాడు.

ఇరువురుకూడా నాలుగవ రౌండుకు చేరుకున్నారు.

ఒలింపిక్ కుస్తీ పోటీలలో భారతదేశం పతకం పొందగలిగింది 1952లో మాత్రమే. అప్పుడు కె. డాదాడ్ జాంధవ్ చెయిన్ పోటీలలో కాంస్య పతకం సంపాదించాడు.

బాక్సింగ్ పోటీలలో భారతీయులు చాల అనాధంగం కలిగించారు.

దాల్జిత్ కర్నిసింగ్, రణధీర్‌సింగ్ 34, 44 స్థానాలు మాత్రమే పొందగలిగారు. వీరు విముక్తాహం కలిగించడానికి కారణం ప్రాక్టీస్ లోపమేనని అంటున్నారు.

ఇటలీ చెందిన ఏంజిలో స్కాల్టాన్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

చిన్న పోటీలలో అమెరికా విజయాలు

అమెరికాకు చెందిన మార్క్‌స్పిట్జ్ ఒలింపిక్ ఈత పోటీలలో వరుసగా మూడవ స్వర్ణ పతకం సంపాదించాడు.

రెండు వందల మీటర్ల ఫ్రీస్టైల్ పోటీలలో ప్రపంచ రికార్డును అధిగమించాడు.

ఈత పోటీలలో నాలుగు రకాల పోటీలలోను రికార్డులు అధిగమించడం జరిగింది.

సిక్స్ రెండు వందల మీటర్ల ఫ్రీస్టైల్ పోటీలో తాను నెలకొల్పిన రికార్డును అధిగమించాడు.

ఇతడు ఈ దూరాన్ని ఒక నిమిషం 53.5 సెకండ్ల కాలంలో ఈదగలిగాడు.

ఇంతకుముందు ఇతడు 200 మీటర్ల బటర్‌ఫ్లై, 4 × 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లలో పోటీలలో స్వర్ణపతకాలు సాధించి వున్నాడు.

స్త్రీల పందొమ్మిదవ ఫ్రీస్టైల్ పోటీలో కాలిఫోర్నియాకు చెందిన కాంద్రా ఏల్బర్ ప్రపంచ రికార్డును అధిగమించింది.

అయితే స్త్రీల రెండువందల మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ ఈత పోటీలో ఆస్ట్రేలియా అమ్మాయి వారిలో పోటీలో ఓడిపోయింది.

పురుషుల పందొమ్మిదవ బ్యాక్‌స్ట్రోక్ పోటీలో తూర్పు జర్మనీకి చెందిన పోలాండ్ మాస్ స్వర్ణపతకం పొందాడు.

పురుషుల పందొమ్మిదవ బ్రెస్ట్‌స్ట్రోక్ పోటీలో జపాన్‌కి చెందిన యోషియుకి తగూచి రికార్డు అధిగమించాడు.

విన్న బాక్సింగ్ పోటీలలో కీన్యాకి చెందిన ఫిలిప్‌వారింగ్, ఈజిప్టు చెందిన మహమ్మద్ సలాఅబిన్, అర్జెంటీనాకు చెందిన మేరియా కల్టర్బీ ఓటిక్ విజయాలు పొందారు.

ఫెండర్లన్ పోటీలో సోవియెట్ యూనియన్ జట్టు అగ్రస్థానంలో వున్నది.

సోవియెట్‌యూనియన్ 3095 పాయింట్స్ సంపాదించింది.

వ్యక్తిగత పోటీలలో పావెల్ లెస్నోవ్ 3101 పాయింట్స్‌తో అధిక్యతలో వున్నారు.

హాకీలో పాకిస్తాన్‌కు మరొక విజయం

ఒలింపిక్ హాకీ పోటీలలో పాకిస్తాన్ జట్టు గ్రూప్ (ఏ) పోటీలో మరొక విజయం పొందింది.

పాకిస్తాన్ జట్టు ఉగాండా జట్టును 5-1 గోల్సు తేడాతో ఓడించింది.

ఆట మొదటి అర్ధ భాగం పూర్తి అయ్యేటకి పాకిస్తాన్ 2-0 గోల్సుతో అధిక్యత పొందివున్నది.

పాకిస్తాన్‌కు అక్తర్ ఇస్లాం, అష్ఫాక్ గోల్సు చేశారు.

మరొక మ్యాచ్‌లో స్పెయిన్, పశ్చిమ జర్మనీ మధ్య ఆట డ్రాగా అంతమయింది. ఏ జట్టు గోల్ చేయలేకపోయింది.

గ్రూప్ "బి" పోటీలో పశ్చిమ జర్మనీ జట్టు అర్జెంటీనాజట్టును 2-0 గోల్సు తేడాతో ఓడించి తమ అధిక్యతను నిలుపుకున్నది.

డాన్సెట్‌బాల్

డాన్సెట్‌బాల్ పోటీలలో ఫ్యూర్టోరికో జట్టు ప్రపంచ చాంపియన్ అయిన యుగోస్లావియా జట్టును ఓడించి విజయం కలిగించింది.

స్కోరు: 10—14.

ఆట పగటిపూటప్పటికి ఫ్యూర్టోరికో 30-31 పాయింట్స్‌తో వెనుకబడి వున్నది.

జపాన్‌కు స్వర్ణ పతకం

జపాన్ జిమ్నాస్టిక్ జట్టు ఒలింపిక్ స్వర్ణ పతకం సంపాదించింది.

మొత్తం 571.25 పాయింట్స్ సంపాదించాడు.

డైవింగ్ పోటీలో ఇటలీ చెందిన ప్రాంతాలు ఆధిక్యతలో వున్నాయి.

వాలీబాల్

పురుషుల వాలీబాల్ పోటీలో బల్గేరియా జట్టు, బెల్జియాలో జట్టును ఓడించింది.

మహిళల వాలీబాల్ పోటీలో జపాన్ జట్టు పశ్చిమ జర్మనీని ఓడించింది.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు : హైదరాబాద్ (ఆం. ప్ర.)

టెండరు పాడిగింపు నోటీసు

ఆకిడీసు మరియు ధీమవరంపట్ల 10,000 మె. టి. కెపాసిటీ గలిగిన ఆహార ధాన్యాల గోదాములు మరియు తత్సంబంధమైన కట్టడములు నిర్మాణముకొరకు టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ 20—9—72 వరకు పొడిగించడమైనది.

టెండరు డాక్యుమెంట్ల అమ్మకము : 11—9—1972 నుంచి 18—9—1972 వరకు

టెండరు డాక్యుమెంట్లకొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ: 9—9—1972

ప్రతి ఎనికి చెల్లింపవలసిన ఎర్నెస్టు మనీ డిపాజిట్ రు. 25,000/—.

ఇతర అన్ని షరతులలో మార్పు లేదు.

సీనియర్ రీజినల్ మేనేజర్.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

"వైద్య విద్యాలయ" పరిషత్తు

వైద్య పరిషత్తు అక్టోబర్ 24 నుండి 29 వరకు జరుగును. ఫీజులు చెల్లించుకొనుటకు ఆఖరు తేదీ సెప్టెంబరు 15. దరఖాస్తు, సిలబస్‌లకు రు. 1/—పంపాలి. పసుపులేటి కృష్ణమూర్తి. ప్రధాన కార్యదర్శి. ఆంధ్రా ఆయుర్వేద పరిషత్తు, విజయవాడ—3.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగ, సాలూరు మునిసిపల్ పరిధిలో 9వ వార్డు కొండి వీధిలో Asst నెం 3840 గల 14' × 93 విస్తీర్ణముగల ఈ దిగువ హద్దులుగల మునిసిపలు భూమి స్థలమును బహిరంగముగ మునిసిపల్ కమీషనరుగారిచే తే 15—9—72 దీ సాయంకాలము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసునందు బహిరంగముగ వేలం వేయబడును.

ఈ దిగువ చుట్టుపు, నిబంధనలకు లోబడి పోటీలో పాల్గొనవలయును.

1. డిపాజిట్టు రు. 100-00లు కట్టి పాటలో పాల్గొనవలయును.
2. పాట మొత్తము పాట అయిన వెంటనే కట్టవలయును. డిపాజిట్టు మినహాయించుకోవలయును.
3. పాట కారణము తెలుపకయే నిలుపుదల లేక వాయిదా వేయుటకు కమీషనరుగారికి అధికారము కలదు.
4. పాట కంట్రాక్టు లేక కొన్నిలు వారి ఆమోదమునకు లోబడి యుండును.
5. హామైన పాటదారులు లేక వారి అధికారము పొందిన ఏజెంట్లు పాటలో పాల్గొనవలయును.
6. ఆటంకములు, ఆక్షేపణలు, పొరపాట్లు పాటకు ముందుగా తెలియపర్చవలయును. పాట తరువాత పరిశీలింపబడవు.

—: హద్దులు :—

తూ॥ నపిరి పార్వతమ్మ వెంకటిల్లు
పం॥ కీపకుర్తి వెంకటరత్నంగారి బాళీ స్థలము
ఉ॥ ఆరిశెట్టి సీతారామయ్య గారి బాళీ స్థలము
ద॥ మునిసిపల్ రోడ్డు—

(సం) కె. రాయన్న,
కమీషనరు ఇన్‌చార్జి,
సాలూరు మునిసిపాలిటీ.

క్షామ నివారణకు మంజూరైన నిధులు

ఇతర ప్రయోజనాలకు ఉపయోగించవద్దని మంత్రి శ్రీ లక్ష్మణదాసు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఆగస్టు 30— దుర్భిక్ష ప్రాంతాలన్నింటా సహాయ కార్యక్రమాలు చేపట్టగలని. దీనినిమిత్తం మంజూరైన నిధులను పాతబకాయిలు తీర్చడానికి ఉపయోగించరాదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా అధికారులు, డి.డి.ఓలు, తహసిల్దారుల సమావేశంలో కోరారు.

తీవ్ర దుర్భిక్షానికిలోనైన కోస్తా, గిరిజన ప్రాంతాలలో మరిన్ని సహాయక కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా, అధికారులు కార్మిక ఉపాధి పనుల ఆదాయాలను సిద్ధంచేయాలని ఆయన కోరారు.

జిల్లాలో వర్షాల రికార్డు, దూగాణిపైర్ల పరిస్థితి, మెట్టపంటలు, ఆహారధాన్యాల అవసరాలు, దుర్భిక్ష నివారణల గురించి కలెక్టరు పి. ఎ. మంత్రికి వివరించారు.

శ్రీకాకుళం జిల్లాలో కరవు నివారణ కార్యక్రమాలు రెండ్రోజుల లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు మంత్రి శ్రీ లక్ష్మణదాసు పత్రికలవారికి తెలియజేశారు.

జిల్లాలో కేవలం పది శాతం మాత్రమే దూగాణి పూజులు సాగయినట్టు అయన చెప్పారు. వర్షాలు లేకపోవడంవల్ల మెట్ట పైర్లకు నష్టం వాటిల్లినదని అన్నారు.

కలెక్టరు అందించిన వివరాలు అయిదువేల టన్నుల బియ్యం అవసరమని, ఆహార ధాన్యాల సరఫరా విషయంలో తాను పౌర సరఫరాల అధికారితో సంప్రతింపగలదని అయన హామీ ఇచ్చారు.

దుర్భిక్ష పరిస్థితులవల్ల హరిజనులు, గిరిజనులు, మధ్య తరగతి రైతులు ఎక్కువగా దెబ్బతిన్నారని మంత్రి అన్నారు. సహాయ కార్యక్రమాలలో అధికారులతో అనధికారులు సహకరించగలరన్న ఆశాభావాన్ని శ్రీ లక్ష్మణదాసు వ్యక్తపరచారు.

దుర్భిక్ష పరిస్థితిని స్వార్థానికి ఉపయోగించుకొనేవారిపై తీవ్రమైన చర్యలు తీసుకోగలమని ఆయన హెచ్చరించారు.

వనపర్తి తాలూకాలో పశువుల మేతకు, మంచినీటికి కటకట

దుర్భిక్ష పరిస్థితిపై శాసనసభ్యుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30— మహబూబ్‌నగరం జిల్లా వనపర్తి తాలూకాలో ఖరీఫ్‌లో వేసిన లక్ష ఎకరాల పంట నీరులేక ఎండిపోయిందని శాసనసభ్యుడు శ్రీ పి. అయ్యప్ప నేడొక ప్రకటనచేశారు.

కడచిన రెండు సంవత్సరాలుగా ఈ తాలూకా దుర్భిక్ష స్థితిలోనే వున్నదని అయన తెలియజేశారు.

ఆర్థికంగా బలహీనమైన వర్గాలవారు నీరు లేక, తిండి లేక ఎదుర్కొంటున్న కష్టాలు తీవ్రంగా వున్నాయని. ఇంకా గ్రామం లేక పదిశాతం పశువులు చనిపోయాయని అయిన పేర్కొన్నారు.

మెహబూబ్‌నగరం జిల్లాలో ఎక్కడా లేనంత దుర్భిక్షం ఈ తాలూకాలో అలుముకొన్నది.

ఈ వర్షాకాలారంభం నుంచి ఒక్క నీటి చుక్కకూడా ఆకాశం నుంచి పడలేదు.

తాలూకాలోని నాలు ఫిర్కాలలో 144 గ్రామాలు వున్నాయి.

బావులు త్రవ్వేందుకు మిగిలిపోయిన పనులను చేపట్టుటకు ఇప్పుడు కేటాయించిన డబ్బు రూపాయలు ఏ మాత్రం సరిపోవని శ్రీ అయ్యప్ప పేర్కొన్నారు.

ప్రతిగ్రామంలోను కనీసం చెరువు నుండి తుపాకి నిలిగించే విధంగా కరవు కార్యక్రమాలు చేపట్టాలని అయన సూచించారు.

ప్రతి గ్రామానికి 10 బస్తాల చొప్పున సహకార సంఘాలద్వారా సరఫరాచేయాలని, తాలూకాలోని 23 గ్రామాలలో మాత్రమే చౌకడిపోలు వున్నాయని అయన అన్నారు.

వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టుటకు రైతులకు బురాలు ఇవ్వడానికిగాను భూమి తనిఖీవ్యాంకులలో అమలులోవున్న నిబంధనలను సవరించాలని శ్రీ అయ్యప్ప సూచించారు.

హరిజన సంక్షేమ సంస్థ ఏర్పాటుకు ప్రతిపాదన

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు భీమడోలు సమితి పర్యటనలో మంత్రి శ్రీ పండలి ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా మెట్ట ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, ఆగస్టు 30— హరిజనులు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పండలి వెంకటకృష్ణారావు ప్రకటించారు.

ఏలూరులో 75 ఇళ్ళగల ఇందిరానగర్ కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ అలా అన్నారు.

హరిజనులను కాపాడడానికి జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్సు దాష్టీకులుగా చేసినట్టు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని మంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులకోసం నలభై కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ, స్కూలు భవనానికి స్థలం విరాళంగా ఇచ్చిన ఏజయవాడకు చెందిన దుదురూరి స్వరాజ్యంను అభినందించారు.

పాఠశాలలు చాలవరకు ప్రయివేట్ భవనాలలో వున్నందువల్ల ఇరుకుగా వుంటున్నాయని, అందువల్ల పాఠశాలలకు తగినంత భవనాలను ఏర్పాటుచేయవలసిన అవసరత కలదని అయన వివరించారు.

సభకు భీమడోలు సమితి ప్రెసిడెంట్ అధ్యక్షత వహించారు.

భీమడోలు సమితి దుర్భిక్షానికి తీవ్రంగా గురైందని అయన అన్నారు.

సల్లడెర్ల సమితి

సల్లడెర్ల సమితిలోని చీపురుగూడెం గ్రామంలో 40 ఇళ్ళగల హరిజన కాలనీకి మంత్రి శ్రీ కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కాలనీకి ప్రకాశం కాలనీ అని పేరు పెట్టారు.

పంచినీటి సౌకర్యాలు కల్పించాలని, దుర్భిక్ష సహాయక చర్యలు ప్రారంభించాలని శ్రీ ఇ. ఆంజనేయులు, శ్రీ కె. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

కొయ్యలగూడెం సమితి అధ్యక్షుడు శ్రీ పి. సూర్యచంద్రరావు అధ్యక్షత వహించగా, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం సభలలో ప్రసంగించారు.

పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతాలలో పరిస్థితులు నిజంగా దారుణంగా వున్నాయని అన్నారు.

బుట్టాయగూడెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ, రెండు ఎకరాల స్థలాన్ని, ఆరువేల రూపాయల నగదును విరాళంగా ఇచ్చిన శ్రీ కె. చంద్రయ్యను మంత్రి కొనియాడారు.

జిల్లేరు, బాయనేరులపై అనకట్టలు కట్టడింపవంటి శాశ్వత దుర్భిక్ష నివారణ చర్యలను పరిశీలించగలనని అయన అన్నారు.

నర్సాపురంలో పూర్తి హర్తాళ్

మునిసిపల్ ఉపాధ్యాయుల నిరాహారదీక్షకు సానుభూతిగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సాపూర్, ఆగస్టు 30— స్థానిక మునిసిపల్ ఉపాధ్యాయులు గత ఎనిమిది రోజులుగా జీతాలుచెల్లించని కారణంగా వారికి సానుభూతిని తెలుపడానికిగాను పట్టణంలో అన్ని హర్తాళ్లను మూసివేశారు.

పట్టణంలోని అన్ని హర్తాళ్లను మూసివేశారు.

టైలర్ హైస్కూలు, మిషన్ హైస్కూలు, గవర్నమెంటు గిర్లు హైస్కూలు, వై. యస్. కళాశాల, స్త్రీల కళాశాల విద్యార్థులు నేడు తరగతులకు హాజరుకాలేదు.

మునిసిపల్ కార్యాలయం వద్ద 140 మంది ఉపాధ్యాయులు ధరణ జరిపారు. గత 23 రోజులనుంచి ఉపాధ్యాయులు 140 మంది నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు.

నేటి ఉదయం మునిసిపల్ కార్యాలయం నుంచి పెద్ద ఊరేగింపు జరిగింది. ఉపాధ్యాయుల దుస్థితి ప్రభుత్వ దృష్టికి తేవడానికి గాను ఊరేగింపులో పాల్గొన్నారు.

నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సాపురం, ఆగస్టు 30— నర్సాపురానికి చెందిన 73 సంవత్సరాల వృద్ధుడు శ్రీ జి. సత్యనారాయణమూర్తి 27వ తేదీ సాయంత్రంనుంచి ఇక్కడి విరవక్షిక నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. ఆయనతోపాటు పట్టణపౌరులు కూడా రిచే నిరాహార దీక్షలు సాగిస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్య పరిష్కారమయ్యే వరకు తన దీక్ష క

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

రాజకుమారిలో
రవీంద్ర ఆర్టు పిక్చర్స్
దత్తపుత్రుడు
(సూపర్ రంగుల చిత్రం)

70 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు-దానవుడు
శోభన్‌బాబు, శారద

కృష్ణ సమర్పించు
జయప్రద పిక్చర్స్
పండంటి కాపురం
ఈస్ట్‌మన్‌కలర్

21 వ రోజు
శ్రీ సంజీవి మూవీస్
నీతి నిజాయితీ
దర్శకత్వం:
శింగీతం శ్రీనివాసరావు.
కడుపుబ్బ నవ్వించే చిత్రం

విపణివీధి

విజయవాడ

విజయవాడ, ఆగస్టు 30—

బులియన్ మార్కెట్

వెండి 1 కి. గ్రా.	510-00
వెండి 10 గ్రా.	5-15

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	430-00
పాలకొల్లులో	380-00
అమలాపురంలో	380-00

ధాన్యం

అక్కుపట్టు	100 కి. గ్రా.	78-00
నెంబర్లు		—

బియ్యం

అక్కుపట్టు	100 కి. గ్రా	120-00
నెంబర్లు		148-00

అపరాలు

కందులు	140-00
మినుములు	228-00
పెసలు	155-00
శనగలు	—
పేరుశనగకాయ	—
పేరుశనగ పప్పు	—
పేరుశనగ నూనె	433-00
ఫనియాలు	—

న్యూఢిల్లీ, ఆగస్టు 30— 1857 స్వాతంత్ర్య యుద్ధంలో మృతిచెందిన అమర వీరుల స్మృతి చిహ్నంగా నెలకొల్పిన ఒక స్తూపాన్ని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బాలేశ్వర్‌ప్రసాద్ ఆవిష్కరించారు.

శ్రీకాశవాణి

శుక్రవారం, సెప్టెంబర్ 1

విజయవాడ

ఉ॥ 7-25 జిదేగులాం అలిఖాన్ రికార్డులు. మ॥ 12-05 వేణువు: వై. సుబ్రహ్మణ్యం. (ఈ కార్యక్రమాన్ని తిరిగి సా॥ 5-30 కి వినవచ్చు). 12-40 ఫ్యాక్టరీలో కార్మికుడు- ఇంటిలో యజమాని (కార్మికుల కార్యక్రమంలో) రచన: సుమన్. 1-30 తదుతీమంతులు: శ్రీకృష్ణ జయంతి ప్రత్యేక కార్యక్రమం. రచన: ఎస్. సిహెచ్. కృష్ణమాచార్యులు, సా॥ 7-15 వంటనీవలు: ఆవులలో, గేదెలలో గర్భోత్పత్తిని పెంచే దెలా? సంభాషణ. 9-15 లలితసంగీతం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-45 నాదస్వర కచేరి: షేక్ చిన మౌలా సాహెబ్. 8-35 ఎస్. ప్రభావతి (వీరి కార్యక్రమాన్ని తిరిగి రాత్రి 9-15కు కూడా వినవచ్చు.) సా॥ 8-00 "నడుస్తున్న చరిత్ర"—సమర్పణ: శ్రీ జి. శ్రీహరి. 9-00 "పప్పు గోపాల చూడామణి"—క్షేత్రయ్య పదాలలో కూర్చిన ప్రత్యేక కార్యక్రమం. సమర్పణ: శ్రీ పంచాల జగన్నాథరావు.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 కిషోర్ అమోన్‌కర్. మ॥ 2-30 ఇహినోన్ కే లియే. సా॥ 9-00 నైరంగ్. 9-30 వాద్యసంగీత్.

మద్రాస్—ఎ

ఉ॥ 7-45 వీణకచేరి: జి.ఎస్. దండపాణి. ఎ. దుత్తయ్య. మ॥ 1-30 నాదస్వరం: పి. ఎస్. ఏకాంబరవిశ్వా (ఈ కార్యక్రమాన్ని తిరిగి సా. 5-04 కి కూడా వినవచ్చు) 2-30 ఎ వి. జెల్లమ్మాళ్ కృష్ణమూర్తి. సా॥ 9-15 వేణువు: ఎన్. రేసు. 9-30 "పప్పు గోపాల చూడామణి" తమిళ సంగీత రూపకం. పాల్గొను కళాకారులు: టి.కె. పట్టమ్మాళ్ ఎం. ఎస్. రదుదేవి, ఎం. బాలముర కృష్ణ. 10-30 హిందుస్థానీ సంగీతం-అబ్దుల్‌హరీం జాఫర్‌ఖాన్ (సితార్).

మద్రాస్—బి

మ॥ 12-40 చారిత్రక పురుషుడు-అలెగ్జాండరు, ప్రసంగం: వై. రామకృష్ణ. సా॥ 8-15 ఇత్యాతి-హిందీ సీరియల్ నాటిక-రచన: ఆరిగపూడి. 8-30 ఇన్సిరైపి. సుశీల.

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం!
ఆంధ్రులు మన్నెన్నడు కని విని ఎరుగని పూర్తి క్రైమ్, సస్పెన్స్, మరియు సెక్స్‌తో కూడిన అందరూ చూడవలసిన చిత్రం!
విజయవాడ: అప్సర (A.c)
గుంటూరు: రంగమహల్
అశోక్‌కుమార్
ప్రాణ్
యోగితాబాలి
కబీర్‌బేడి
హెలెన్, రాజేంద్రనాథ్
మెహమూద్ (జు)
జితేంద్ర, రేఖా
సోనియా, సహని
మదన్‌పురి నటించిన
ప్రమిలా పిక్చర్స్ సమర్పించు
సజా
సంగీతం: సోనిక్ ఓమి
బాంబే ఫిల్మింగ్ లో
GOLDEN

ఏతకమూరి సుబ్బారాయుడు సమర్పిత
భామామణి
కన్నతల్లి
నిర్మాత: డి. వివేకానందరెడ్డి
ఆర్. సీతారామరాజు
దర్శకుడు టి. మాధవరావు
అటు చక్కు తిప్పుతుంటే కృష్ణుడే అనుకున్నా!
ఇటు హారన్ కొడుతుంటే అర్జునుడే అనుకున్నా!
కాలికింద బిస నాకిన కారాపినప్పుడు పిక్కబలం చూసి నిన్ను భీముడే అనుకున్నా!
మీరు మీరు ఒకటే అనుకున్నా!
పలుపారైన పాటలుగల చిత్రం!

శ్రీరామ్ ఫిలింస్
నిజం నిరూపిస్తా
5 వ వారం
ఈస్ట్‌మన్‌కలర్
జానకిరామ్
సంగీతం: సత్యం నిర్మాత: ఆర్. నరసింహారావు
వాహినీ, విజయా, లక్ష్మీ కంబైన్స్

అవతారం హితబోధ!
"నా చదువు పూర్తికాందే పెళ్లి చేసుకోను, డాడీ!"
ఏమ్మా చదువుకుంటూ... పెళ్లి చేసుకుంటే జైల్లో పెడతారా?
నూటికి నూరుపాళ్లు మిమ్మల్ని ఆనందపరిచే చిత్రం!
NAVARANG
సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్
విత్త దంపతులు
నిర్మాత: నిర్మాత: కె. హేమాంబరధరరావు. పూర్ణాంతీశ్వ

ఒక పోలీస్ ఆఫీసరు భార్య హంతకురాలైతే - ఆనిజం బయటపడితే కలిగే పరిణామాల ఫలితమేమిటో చూడండి!
శక్తి మూవీస్
ఇన్‌స్పెక్టర్ భార్య
THAPASRANG

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
డి.బి.యన్. ప్రొడక్షన్స్
అబ్బాయిగారు అమ్మాయిగారు
దర్శకత్వం వి. రామచంద్రరావు B.A. (HONS)
నిర్మాత డి.బి. నారాయణ
సంగీతం కె.వి. మహదేవన్
గంగాధర్
శ్రీఫిలింస్
VEEKAY

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao